quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక




EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 199 | బుధవారం, ఏప్రిల్ 11 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

# నేడు ఈద్ ఉల్ ఫితర్

### - రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్10క్విక్ టుడే :**



రంజాన్ సందర్భంగా రాష్ట్రంలోని ముస్లిం సోదరులందరికీ సీఎం రేవంత్ రెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు.

మిగతా 4లో...

### హోర్డింగ్‌లకు సంబంధించిన

# లెక్కలు చెప్పాల్సిందే

### - ప్రచురణకర్తల పేర్లను తెలపాల్సిందే - రాజకీయ పార్టీలకు ఎన్నికల సంఘం షాక్

**న్యూఢిల్లీ,ఏప్రిల్10క్విక్ టుడే :** రాజకీయ పార్టీలకు కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. హోర్డింగ్‌లకు సంబంధించిన లెక్కలను సైతం వెల్లడించాలని సూచించింది. దీనికి సంబంధించి ప్రచురణకర్తల పేర్లను ప్రకటించాలని ఆదేశించింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసే హోర్డింగ్స్ విషయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం జాయింట్ డైరెక్టర్ అనూజ్ చండక్ ఓ ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థుల ప్రచార ఖర్చును అంచనా వేయడానికి హోర్డింగ్స్‌పై ప్రచురణ కర్తల పేర్లు తప్పనిసరిగా ముద్రించాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఇటీవల కాలంలో ప్రచురణ కర్తల పేర్లు లేకుండా ఎన్నికల ప్రచారానికి సంబంధించిన బ్యానర్లు, హోర్డింగ్స్ ఎక్కువగా




ఏర్పాటు చేస్తున్నారు. దీంతో ఎన్నికల సంఘం రంగంలోకి దిగి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలు జరిగే అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలి ప్రాంతాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయని అధికారులు తెలిపారు. అలాగే ఎన్నికల సంబంధిత సామాగ్రి, హోర్డింగ్స్ విషయంలో కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఈసీ సూచించింది. ఛీఫ్ ఎలక్షన్ కమీషనర్ రాజీవ్ కుమార్, జ్ఞానేష్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధు ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అనూజ్ చండక్ తెలిపారు. ప్రజాప్రతినిధ్య చట్టం 1951

మిగతా 4లో...

### కవిత కేసులో సిబిఐ

# ఇంటరాగేషన్

### - సవాల్ చేస్తూ కవిత పిటిషన్ - 26కు వాయిదా వేసిన కోర్టు




**న్యూఢిల్లీ,ఏప్రిల్10క్విక్ టుడే :** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సీబీఐ ఇంటరాగేషన్ చేయడాన్ని కవిత తరపు న్యాయవాదులు తప్పుబట్టారు. సీబీఐ ప్రశ్నించడాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై బుధవారం కోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై ఈనెల 26న సీబీఐ ప్రత్యేక కోర్టులో విచారణ జరుగనుంది. ఇప్పటికే కోర్టులో వాదనల సందర్భంగా కవితను తీహార్ జైల్లో

మిగతా 4లో...

### భువనగిరి ఎంపి

# గెలుపే లక్ష్యం

### నేతలకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్10క్విక్ టుడే :** భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్యనేతల సమావేశం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాసంలో జరగగా సిఎం రేవంత్ తదితరులు పాలొ÷–గన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం కోసం చేపట్టాల్సిన కార్యాచరణ, ఎన్నికల ప్రచార కార్యక్రమాలపై నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈనెల 21న నామినేషన్ వేయనున్న నేపథ్యంలో అదే రోజు భువనగిరిలో బహిరంగ సభ నిర్వహించాలని సీఎం సూచించారు. మే తొలి వారంలో నిర్వహించే సభకు ప్రియాంకగాంధీని ఆహ్వానిస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు.

మిగతా 4లో...





### చంద్రబాబకు ఓటేస్తే పథకాలన్ని

# మాయం

- అధికారంలోకి రాగానే నయవంచన
- జిత్తులమారి పార్టీలను తిప్పికొట్టాలి
- చంద్రముఖిగా వచ్చి రక్తం పీలుస్తాడు
- పల్నాడు ప్రచారంలో సిఎం జగన్ పిలుపు

వివరాలు 4లో

### కంటోన్మెంట్ అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థిగా

# గైని నందిత

### - లాస్య సోదరికే టిక్కెట్ ఖరారు చేసిన కెసిఆర్




**హైదరాబాద్,ఏప్రిల్10క్విక్ టుడే :** సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి బిఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించింది. తమ పార్టీ నుంచి దివంగత సాయన్న మరో కూతురు నందితను ప్రకటించింది. ఇప్పటికే ప్రధాన పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయి. ముందుగా కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించింది. శ్రీ గణెశిష్ పేరును కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసింది. శ్రీ గణెశిశ్ ఇటీవల బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. బీజేపీ తమ అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది. విపక్ష బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థి పేరును బుధవారం నాడు ఖరారు చేసింది. దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత సోదరి గైని నివేదితకు పార్టీ టికెట్ ఇచ్చింది. పార్టీ అధినేత కేసీఆర్ బుధవారం నాడు అధికారికంగా వెల్లడించారు. నివేదిత అభ్యర్థిత్వానికి సంబంధించి స్థానిక నేతలు, పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ చర్చించి నిర్ణయం తీసుకున్నారు. కంటోన్మెంట్ సిట్టింగ్ ఎమ్మెల్యే లాస్య నందిత ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన సంగతి తెలిసిందే. ఆమె మృతితో కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. లోక్ సభ

మిగతా 4లో...

### వర్షాకాలం ముగిసే వరకు

# నీటి ఎద్దడి రాకుండా చూడాలి

- నిరంతరాయంగా ఇదే పద్దతిని కొనసాగించాలి
- కలెక్టర్లతో వేసివి నీటి ఎద్దడిపై సిఎస్ సమీక్ష



**హైదరాబాద్,ఏప్రిల్10క్విక్ టుడే :** రాష్ట్రంలో తాగునీటి పరిస్థితి, వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, పాఠశాలల్లో అత్యవసర నిర్వహణ పనులు, వడదెబ్బ నివారణ చర్యల పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈరోజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో తాగునీటి పరిస్థితిని నిశితంగా పరిశీలించి,

### జగన్‌ను భూస్తాపితం చేస్తేనే

# పేదవిరగడ



తణుకు ఉమ్మడి ప్రచారంలో టిడిపి అధినేత చంద్రబాబు

వివరాలు 4లో

### కాంగ్రెస్‌ను పడగొట్టే

# ఖర్మ మాకు లేదు

- ఫోన్ ట్యాపింగ్ కాదు..మంచినీళ్లపై దృష్టి పెట్టండి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్,ఏప్రిల్10క్విక్ టుడే :** రాముడు మాకు కూడా దేవుడే. రాముడికి మొక్కుదాం.. ఓటుతో ఎన్నిక ల్లో బీజేపీనీ తొక్కుదాం అంటూ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఘట్‌కేసర్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన ఖర్మ మాకు లేదు అన్నారు కేటీఆర్. ఫోన్ ట్యాపింగ్ మీద పెట్టిన శ్రద్ధ.. మంచినీళ్ల మీద పెట్టమని హితవు పలికారు. రైతు బంధు, దళిత బంధు, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్, బతుకమ్మ చీరలు సహా అన్ని రద్దు చేశారని విమర్శించారు. రాహుల్ భారత్ జోడో యాత్ర అని దేశమంతా తిరుగుతుంటే రేవంత్ రెడ్డి ప్రధాని

మిగతా 4లో...



విద్యార్థుల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడిన

# ఉపాధ్యాయుడిని తొలగించాలి

## ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ డిమాండ్



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగిక వేధింపులకు పాల్పడ్డ ప్రధానోపాధ్యాయుడు అండెం మాధవరెడ్డిని సర్వీస్ నుండి పూర్తిగా తొలగించి విచారణ వేగవంతం చేసి బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో బాధిత కుటుంబాలను పరామర్శించి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ అనపర్తి మమత మహిళా సంఘాల ప్రతినిధులు తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయుడు భాధ్యతను విస్మరించి మద్యం సేవించి విధులకు హాజరై విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ సంవత్సర కాలంగా లైంగిక వేధింపులకు పాల్పడుతూ తల్లిదండ్రులకు ఎవరికి చెప్పకూడదని భయభ్రాంతులకు గురిచేసి గుట్టు చప్పుడు కాకుండా తన అరాచకాన్ని దీర్ఘకాలికంగా కొనసాగించాడని ఆరోపించారు. జిల్లా మండల విద్యాశాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం వల్ల లోపం కొట్టొచ్చినట్టు కనబడుతుందని విమర్శించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల విద్యార్థినులు మహిళలకు విద్యాసంస్థలు పని ప్రదేశాల్లో రక్షణ కరువై లైంగిక వేధింపులు అత్యాచారాలు హత్యలు ప్రతినిత్యం జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గుండాలలోని బాధిత కుటుంబాలకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ ఎండి ఖలీల్ బత్తిని బిక్షం స్థానికులు లక్ష్మి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ఖాళీ

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మంది కౌన్సిలర్లు








**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** మేడ్చల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది అ పార్టీకి చెందిన పదిమంది కౌన్సిలర్లు బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ నేతృత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వరుస చేరికలతో కారు పార్టీ దిక్కుతోచని స్థితిలో పడిందనే చెప్పాలి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల కోసం రెచ్చగొడితే చర్యలు తప్పవు

## నల్లగొండ జిల్లా ఎస్పీ చందన దీప్తి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 10. (క్విక్ టుడే) :** రాజకీయ పార్టీల సభలు,సమావేశాలు, ర్యాలీలు నిర్వహించినప్పుడు వ్యక్తుల మధ్య, వివిధ వర్గాల్లో మత పరమైన,కులం, భాషా ఆధారంగా రెచ్చగొట్టడం మరియు ఎవరైనా సరే ఒక వ్యక్తిని ఫలానా అభ్యర్థికే బలవంతంగా ఓటు వేయమనటం చేస్తే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం చర్యలు. తీసుకుంటామని జిల్లా ఎస్పీ చందాన దీప్తి హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం రాజకీయ పార్టీల నాయకులు సభలు, ర్యాలీలు నిర్వహించాలని జిల్లా ఎస్పీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ పార్టీలు మీటింగులు గానీ ర్యాలీలు గానీ నిర్వహించే సమయంలో భారతీయ పౌరుల్లో, వివిధ వర్గాల్లో మతపరమైన, తెగ, కులం, వర్గం,లేదా భాషా పరమైన అంశం ఆధారంగా దాన్ని రెచ్చగొట్టడం లేదా రెచ్చగొట్టడానికి ప్రేరేపించడం, ప్రయత్నించటం లేదా శత్రుత్వాన్ని పెంచడం, విద్వేషాన్ని రెచ్చగొట్టడం చేయటం. ఇతర రాజకీయ పార్టీలు మరియు ఎవరైనా సరే ఒక వ్యక్తిని ఫలానా అభ్యర్థికే ఓటు వేయమని బలవంతం చేయటం లేదా చట్టం తెలిసినట్టుగా కాకుండా వేరే విధంగా ప్రవర్తించటం, నేరంగా పరిగణిస్తారు. పై నిబంధనలు ఉల్లంఘిస్తే మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం IPC సెక్షన్స్ 153A, 171E, ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్స్ 123(3)(ఏ), 125 సెక్షన్ మరియు ఇతర చట్టాల ఉల్లంఘన క్రింద కేసులు నమోదు చేయబడతాయి అన్నారు.

PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD,
WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# తైక్వాండో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా యాకస్వామి



**నల్గొండ జిల్లా ప్రతి నిధి.ఏప్రిల్ 10. (క్విక్ టుడే) :**

తైక్వాండో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా జిల్లా కేంద్రానికి చెందిన తైక్వాండో మాస్టర్ చెన్నబత్తుల యాక స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో జరిగిన తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఎన్నికలలో రాష్ట్ర ఎక్జిక్యూటివ్ మెంబర్ గా మాస్టర్ చెన్నబత్తుల యాకస్వామి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా యాకస్వామి మాట్లాడుతూ తైక్వాండో క్రీడ అభివృద్ధితో పాటు క్రీడాకారులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో తన వంతుగా కృషి చేస్తానని తన ఎన్నికకు సహాకారం అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షులు మల్క కొమరయ్య, ప్రధాన కార్యదర్శి వాహజ్ అలీఖాన్, నల్గొండ జిల్లా అధ్యక్షులు గోలి అమరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# సీసీ టీవీల ఏర్పాటుకు ముందుకు రావాలి

## నల్లగొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 10. (క్విక్ టుడే ) :** నేర నియంత్రణ మెరుగైన సమాజ నిర్మాణం కొరకు సిసిటివి కెమెరాల ప్రాముఖ్యత చాలా అవసరమని,జిల్లాలో అన్ని ప్రాంతాలలో ప్రతి చోటా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అప్పుడే నేర నియంత్రణకు అరికట్టవచ్చు నని, జిల్లా ఎస్పీ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా మాట్లడుతూ జిల్లా పరిధిలోని పోలీసు శాఖ తీసుకుంటున్న సిసి కెమెరాల ఏర్పాటుకు సహకరిస్తూ ప్రతి గ్రామాలలో, పట్టణాలలో, వ్యాపార సముదాయాలు, రహదారి కూడలిలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేలా దాతలు ముందుకు రావాలని అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతికతతో సిసి కెమెరాలు అందుబాటులోకి వస్తున్నాయని, వీటిని ప్రతి ప్రాతంలో ఏర్పాటు చేయడం ద్వారా నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో సిసి కెమెరాలు కీలకంగా మారుతున్నాయని,అనేక కేసులను ఛేదించడంలో, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాల మరియు ఇతర నేరాలు జరిగినప్పుడు సిసి కెమెరాల ద్వారా నిందితులను గుర్తించి బాధితులకు న్యాయం చేయడం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని అప్పుడే నేరాలను నియంత్రించడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రశాంత వాతావరణం కల్పించేలా చేయడంలో సిసి కెమెరాలు ఉపయోగపడతాయని అన్నారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

## శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10.(క్విక్ టుడే) :** ముస్లిం సోదరి, సోదరులందరికీ తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన చెప్పారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ రాష్ట్రం ప్రతీకగా నిలిచిందన్నారు. ఈద్- ఉల్- ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.

# బీజేపీ లో చేరిన పిల్లి రామరాజు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 9. (క్విక్ టుడే ) :** తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు నల్లగొండ నియోజక వర్గ ప్రజల కోసం పనిచేస్తానని మాజీ ఏఐఎఫ్ బి నల్లగొండ నియోజకవర్గం నేత ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ పిల్లి రామరాజు యాదవ్ అన్నారు. ముఖ్య కార్యకర్తలు అభిమానులతో కలిసి ర్యాలీగా హైదరాబాద్ బయలుదేరి వెళ్లి కేంద్ర మంత్రి, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమక్షంలో మంగళవారంబీజేపీ లో చేరారు. ఈ సందర్భంగా రామరాజు యాదవ్ మాట్లాడుతూ.. భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి నరేంద్ర మోడీ.. మోడీని మూడవసారి పీఎం చేసుకొని దేశాభివృద్ధిలో భాగస్వామి అవుతాను అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో నన్ను కుటుంబ సభ్యుడిగా భావించి నా వెంట నడిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలలో ఎంతమంది ఇబ్బంది పెట్టిన ప్రజలు నాకు మద్దతుగా దాదాపు 30 వేల ఓట్లు వేశారు అన్నారు. నల్గొండ పార్లమెంట్లో బిజెపి ఎంపీ అభ్యర్థిని గెలిపించుకున్న తర్వాత నల్గొండ మున్సిపాలిటీ పై దృష్టి పెడతా అన్నారు. నల్గొండలో నా ఎదుగుదలను ఓర్వలేక చాలామంది నన్ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు అన్నారు. బీసీ నాయకుడిగా పార్టీలో నాకు సముచిత స్థానం కల్పిస్తానని కిషన్ రెడ్డిఅన్నా డని తెలిపారు , జిల్లా నాయకత్వం తో కలిసి పని చేస్తా అన్నారు.డబ్బులకు అమ్ముడుపోయాడని ఆరోపణలు చేశారు కానీ.. ఈరోజు ధర్మం కోసం, న్యాయం కోసం నేను నిలబడడంతో అవన్నీ ఆరోపణలే అని తేలిపోయాయి అన్నారు. మళ్ళీ చెబుతున్న నా ప్రాణం ఉన్నంతవరకు నా ఆత్మగౌరవాన్ని ఎవరి దగ్గర తాకట్టు పెట్టను అన్నారు. నల్గొండ నియోజకవర్గ ప్రజలకు, అభివృద్ధి కోసం మాత్రమే తలవంచి పనిచేస్తా తప్ప పదవుల కోసమో, డబ్బుల కోసం ఏ రోజు పిల్లి రామరాజు పాకులాడడు అన్నారు.నల్లగొండ లో నన్ను అడ్డుకోవడం కోసం హేమాహేమీ నాయకులు అక్రమ కేసుల పెట్టి ఇబ్బందులు పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు. అవన్నీ తిప్పి కొట్టి ప్రజల పక్షనే కొట్లాడుతా అన్నారు.

# ఓటింగ్ శాతం పెంచడానికి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి

## పిడబ్ల్యుడి,, ట్రాన్స్ జెండర్స్ లకు ఓటు పై అవగాహన కల్పించాలి

## నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 10. (క్విక్ టుడే) :** సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లో ని మీటింగ్ హాల్లో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట రావుతో కలిసి నల్గొండ జిల్లా, సూర్యాపేట జిల్లాకు చెందిన ఎస్పీలు,అదనపు కలెక్టర్లు,సూర్యాపేట జిల్లా ఏఆర్వోలు,నోడల్ ఆఫీసర్స్,సెక్టోరియల్ ఆఫీసర్స్ తో నల్గొండపార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన" సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల గడువు సమీపిస్తున్న తరుణంలో ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. విభాగలవారీగా సూర్యాపేట జిల్లా పరిధిలోని మూడు నియోజకవర్గాల ఏఆర్ఓ లను నోడల్ ఆఫీసర్లు,సెక్టోరియల్ అధికారులను ఎన్నికల నిర్వహణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.సోషల్ మీడియా ఎస్ ఎస్ టి, వి ఎస్ టి నోడల్ ఆఫీసర్స్ యాక్టివ్ గా ఉండాలని కోరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సమస్యాత్మకంగా ఉన్న పోలింగ్ కేంద్రాలపై దృష్టి సారించాలని చెప్పారు. 18వ తేదీ నుండి నామినేషన్ల ప్రక్రియ మొదలవుతుందని, ఈలోపే ట్రాన్స్ జెండర్స్, పిడబ్ల్యుడి ల తో ఓటరు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద కనీస సౌకర్యాలు అయిన తాగునీరు మరుగుదొడ్లు నీడ ఎండను తట్టుకునే విధంగా అవసరమైతే కూలర్స్ ఉండేలా చూడాలన్నారు. పోలింగ్ స్టేషన్ ల కు సంబంధించి రాండమైజేషన్ ప్రక్రియ పూర్తయిందని, ఈవీఎంల తనిఖీ సైతం పూర్తి చేశామని, ఈ విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. నామినేషన్ ప్రక్రియ అయిపోయిన తర్వాత హెూమ్ ఓటింగ్ ప్రక్రియ మొదలవుతుందని, హెూమ్ ఓటింగ్ పై పిడబ్ల్యుడి, 85 సంవత్సరాలు నిండిన ఓటర్లలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. హీట్ వేవ్ ఉన్న నేపథ్యంలో పోలింగ్ సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా పరిధిలో ఉన్న మూడు నియోజకవర్గాల లో నియోజకవర్గాల వారిగా ఉన్నఓటర్లు? పోలింగ్ స్టేషన్స్,ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ఏ విధంగా చేస్తున్నామనే విషయాలకు సంబంధించి సూర్యాపేట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక నల్గొండ పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనకు వివరించారు. సమావేశం అనంతరం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన ఎలక్షన్ ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్, సోషల్ మీడియా పోస్ట్ ట్రైనింగ్ సెంటర్, బ్యాంకు ట్రాన్సాక్షన్ మోనిటరింగ్ సెల్ లను సందర్శించి పనితీరును పరిశీలించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావు, సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, నల్గొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి,సూర్యాపేట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక, రెవిన్యూ అదనపు కలెక్టర్ పుష్పలత,నల్గొండ రెవిన్యూ అదనపు కలెక్టర్జె. శ్రీనివాస్, నల్గొండ జిల్లా డిప్యూటీ డిఈఓ నటరాజ్, సూర్యాపేట ఏఎస్పీ నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.

# 400 సీట్లకు పైగా బిజెపి గెలుస్తుంది

## బిజెపి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

**నల్లగొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10. (క్విక్ టుడే) :**




వచ్చే పార్లమెంట్ ఎన్నికలో 400 సీట్లతో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని నల్లగొండ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి శానం పూడి సైది రెడ్డి అన్నారు. బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి యువత ,మహిళలు ,వృద్ధులు అన్ని వర్గాల ప్రజలు ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు. పిల్లిరామరాజు రాకతో నల్లగొండ నియెజకవర్గ ములో పార్టీకి మంచి పట్టు వచ్చిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో పచ్చీస్ పతకాలను అమలుకానీ హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారు అని దుయ్యబట్టారు. నల్లగొండ పార్లమెంట్ నియెజకవర్గ పరిధిలో యువతకు ఉపాధి అవకాశాల కోసం పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని తెలిపారు. ఢిల్లీ లో మోడీ ,నల్లగొండ లో సైదిరెడ్డి రావడం ఖాయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన యువత కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డా" నాగం వర్షిత్ రెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, జిల్లా కోశాధికారి మోహన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కంచర్ల విద్యాసాగర్ రెడ్డి, పాశం శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు నాగిరెడ్డి,కౌన్సిలర్ సాయి, నల్గొండ మండల అధ్యక్షుడు బోగరి అనిల్ కుమార్, తిప్పర్తి మండల అధ్యక్షుడు పల్లె ప్రకాష్, కనగల్ మండల అధ్యక్షుడు పులకరం బిక్షం, ఎంపీటీసీ మల్లేష్,పేరిక ముని కుమార్ గడ్డం మహేష్ గారు జిల్లా అధ్యక్షుడు వంగూరు రాఖీ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావిరాల కాశమ్మ నిమ్మల సుధాకర్ రెడ్డి శాంతి స్వరూప్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లెజెండ్ ఇండియన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 10 (క్విక్ టుడే) :** లెజెండ్ ఇండియన్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపకులు, ప్రెసిడెంట్ మామిడి సైదులు ఆధ్వర్యంలో ఈ వేసవి కాలంలో ప్రయాణికుల దాహం తీర్చడానికి నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు భాగంలో చలివేంద్రాన్నిఏర్పాటు చేసారు. జిల్లా అడిషనల్ ఎస్పీ రాముల నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో డాక్టర్ పుల్లారావు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరము విపరీతమైన టువంటి వేసవి తాపం గుర్తించి చలివేంద్రాన్ని స్థాపించిన సేవా తత్పరులు మామిడి సైదులు ని అభినందించినారు. అట్లాగే పేద ప్రజల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంలో ముందు ఒడాలని కోరినారు. ఈ కార్యక్రమంలో బొౖర సుధాకర్ కొంపల్లి బిక్షపతి , మల్లెపాక వెంకన్న, ఆదిమల్ల మణి రాజు బక్రం శ్రీనివాస్ కర్నాటి యాదగిరి , కట్టెల శివకుమార్ చింత యాదగిరి, శ్రీపతి యాదయ్య, గట్టు మల్లయ్య,చింత.శ్రీనివాస్, పండు గోపాలు,తీగల మల్లికార్జున్, చింత ఎల్లయ్య, పల్లె శ్రీనివాస్, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పెద్దపల్లి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

-గడ్డం వంశీ అన్న గెలుపును ఎవరూ ఆపలేరు
-కాంగ్రెస్ పార్టీ చెన్నూర్ మండల యువ నాయకుడు ముంజం బొందయ్య



**చెన్నూర్, ఏప్రిల్ 10. క్విక్ టుడే న్యూస్ :** రాబోయే ఎంపీ ఎన్నికలో పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీ గెలుపు ఖాయమని యువ నాయకుడు ముంజం బొందయ్య అన్నారు. మంగళవారం చెన్నూర్ మండల కేంద్రంలో బొందయ్య మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న గడ్డం వంశీ అఖండ విజయం సాధిస్తారని అన్నారు. బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఈ బిఆర్ఎస్ వాళ్ళు మోసపూరిత మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తుందని బిజేపీ మాటలకే పరిమితమైందని ఈ రెండు పార్టీలకు ఓటమి ఖాయమని కాక వెంకటస్వామి కుటుంబం ఈ ప్రాంతంలో ఎన్నో అభివృద్ధి, సేవ కార్యక్రమాలు చేసారు. ఈ పెద్దపల్లి పార్లమెంట్ పరిసర ప్రాంత వాసులకు కష్టసుఖాలలో పాలుపంచుకున్న కాక వెంకటస్వామి కుటుంబం గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని, అలాగే ఎన్నికలో గెలుపొంది డబ్బులు సంపాదించే కోరిక మన యువ నాయకుడు గడ్డం వంశీ కి లేదని సేవభావంతో యువత జాబ్స్ ఇప్పించడానికి సేవ చేయడానికి నిరుద్యోగులకు ఉపాధి కలిపించడమే నా లక్ష్యం అని రాజకీయాలలోకి వస్తున్న మన గడ్డం వంశీకి మనమంతా అండగా ఉండి వారిని గెలిపించే బాధ్యత మనపైన ఎంతైనా ఉందని అన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినే గెలిపించండి

## కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేస్తే, రాహుల్ గాంధీకి వేసినట్లే : మంత్రి సీతక్క

**పినపాక, ఏప్రిల్ 10, క్విక్ టు డే న్యూస్ :** దేశంలో మోడీ, రాష్ట్రం లో కెసిఆర్ పరిపాలనను భ్రష్టు పట్టించారని, రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్తుపై ఆధారపడి ఉన్నాయని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. బుధవారం మండలంలోని డీవీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశం లో మంత్రి సీతక్క మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు దేశ భవిష్యత్తు కోసం జరిగే ఎన్నికలని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఆత్మ గౌరవాన్ని ఇచ్చిన రాజ్యాంగం ఉండాలా..మార్చాలా అనే చర్చ జరుగుతున్న తరుణంలో నిర్వహిస్తున్న ఎన్నికలివి అన్నారు. భారతదేశ రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్రలను ఛేదించే విధంగా కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలని గతంలో కేసీఆర్ చూస్తే నేడు నరేంద్ర మోడీ అదే చేస్తున్నారని



విమర్శించారు. మోడీ ఛాయ్ అమ్ముకుంది కాంగ్రెస్ పార్టీ కట్టించిన రైల్వే ప్లాట్ ఫారంలోనే అని గుర్తు చేశారు. మోడీ మాట్లాడితే భారతదేశాన్ని పాకిస్థాన్ తో పోల్చి దేశ గౌరవాన్ని కించపరుస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే బడుగు, బలహీన వర్గాల ప్రజల రాతలు మారతారని ఆమె తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీకి డిపాజిట్ దక్కకుండా చేసి, కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన పార్లమెంట్ అభ్యర్థులను అధిక మెజారితో గెలిపించి దేశంలో రాహుల్ గాంధీని భారత ప్రధాన మంత్రి అయ్యే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయడం అంటే రాహుల్ గాంధీకి ఓటు వేస్తున్నామనే అనుకొని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని, పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# బీజేపీకి అధికారం ఇస్తే దేశం సర్వనాశనం

## – సంకె రవి, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు

**చెన్నూర్, ఏప్రిల్ 10. క్విక్ టుడే న్యూస్:**

భారత రాజ్యాంగాన్ని రద్దు చేసే కుట్ర బీజేపీ పార్టీ పన్నుతోందని, కేంద్రంలో మరోసారి బీజేపీకి అధికారం కట్టబెడితే ప్రజాస్వామ్యానికే ప్రమాదం వాటిల్లుతుందని పట్టణంలోని భవన నిర్మాణ కార్మిక సంఘ కార్యాలయంలో నిర్వహించిన పూలే, అంబేద్కర్ జన జాతర కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సంకె రవి అన్నారు. బహుజన సంఘాలతో పాటు పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గత కొద్దిరోజులుగా పూలే, అంబేద్కర్ జన జాతర కార్యక్రమం నిర్వహించబడుతుందని, బహుజనులంతా ఏకమై భారత రాజ్యాంగ స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసేందుకు పన్నాగం పన్నుతున్న ఆర్ఎస్ఎస్, బీజేపీ పార్టీని రానున్న ఎన్నికల్లో ఓడించమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని, అందుకు ప్రజలంతా ఏకమై వారికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని రవి పిలుపునిచ్చారు. అనంతరం చేతి వృత్తుల సంఘ నాయకుడు బోడెంకి చందు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్కే మోహన్ మాట్లాడుతూ, ప్రజలందరూ జ్ఞానవంతులు కావాలనే గొప్ప సంకల్పంతో మహాత్మా జ్యోతిరావు పూలే ఆయన సతీమణి సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించి మహిళలకు చదువు కోసం పాఠశాల ఏర్పాటు చేసారని, ఆయన ఆశయ సాధనకై సావిత్రీభాయి పూలే దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయులుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొని మహిళలకు చదువు నేర్పిందని, అలాగే అంబేద్కర్ గారు సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు చేసి నిమ్న వర్గాల అభివృద్ధి కోసం పాటు పడ్డారని, ఓటు హక్కును ప్రతి ఒక్కరికి కల్పించారని, వివిధ రంగాల్లో పనిచేసిన వాళ్లందరికీ హక్కులు కల్పిస్తూ రాజ్యాంగం రూపొందించడం జరిగిందని, ఇప్పుడు ఈ రాజ్యాంగాన్ని మార్చి 3వేల సంవత్సరాల క్రితం ఉన్న మనస్మృతిని అమలు చేసేందుకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తుందని, సామాజిక సంఘాలు, అభ్యుదయవాదులు, అంబేద్కర్ సంఘాలు, అందరూ దీన్ని ఎదుర్కొనేందుకు రాబోయే ఎన్నికల్లో బీజేపీని ఓడించి మన హక్కులను మనం కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని, మహనీయుల అడుగుజాడల్లో నడవాలని, వారి ఆశయాల కోసం మనవంతుగా కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సిడం సమ్మక్క, గావిడి భూదేవి, మహిళా సంఘం నాయకులు నాగజ్యోతి, బండారు రాజేశ్వరి, యువజన సంఘం నాయకురాలు బోండ్ల సరిత, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు చెక్కుల మారన్న, కుమ్మరి సంఘం కోటపల్లి మండల అధ్యక్షుడు కుందారపు తిరుపతి, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల మహేష్, బెస్త సంఘం నాయకుడు రాసకట్ల పోచం, మైనార్టీ నాయకుడు ఆర్ఎం ఖాన్, మహిళా నాయకులు గావిడి సుజాత, గావిడి సరిత, తొర్రమ్ లక్ష్మి, తులసమ్మ, మధునక్క పాల్గొన్నారు.



# చెన్నూర్ ఆర్టీసీ బస్టాండ్ లో తాగునిటీ ఫ్రిడ్జ్ లో పురుగులు




**చెన్నూర్, ఏప్రిల్ 10. క్విక్ టుడే న్యూస్:** చెన్నూర్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో తాగునిటీ కష్టాలు ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన ఫ్రిడ్జ్ నుండి పురుగులు వస్తున్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ప్రయాణికులు మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుంచి ఫ్రిడ్జ్ ను శుభ్రం చేయకపోవడంతోనే పురుగులు పడి ఉన్నాయని ప్రయాణికులు అగ్రహిస్తున్నారు. ఓ పక్క ఎండలు మండిపోతుంటే బస్టాండ్ కు వచ్చిన ప్రయాణికులు కనీస వాటర్ సౌకర్యం లేక ఇబంది పడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మంచినీటి ఫ్రిడ్జ్ ను శుభ్రం చేయించి వాటర్ సౌకర్యం కలిపించాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## కవిత కేసులో సిబిఐ ఇంటరాగేషన్

విచారించామని కోర్టుకు సీబీఐ తెలిపింది. అయితే పిటిషన్‌పై రిప్లై కాపీ ఇవ్వలేదు. దీనిపై రిప్లై ఇవ్వాల్సిన అవసరం లేదని సీబీఐ తెలిపింది. అటు కవిత తరపున రాణా, మోహిత్ రావు వాదనలు వినిపించారు. సీబీఐ తమకు రిప్లై కాపీ ఇవ్వలేదని కవిత తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సీబీఐ విచారణపై శనివారం సాయంత్రం 5:30 గంటలకు ఆర్డర్ వచ్చిందని తెలిపారు. అయితే కవితను 6వ తేదీన మధ్యాహ్నం 12:30 గంటలకే సీబీఐ విచారించిందని చెప్పారు. ఆర్డర్ రాకుండానే సీబీఐ విచారణ జరిపిందని కవిత తరపు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు.

ముందుగా విచారించాలంటే మరోసారి అప్లికేషన్ దాఖలు చేయాల్సి ఉంటుందని జడ్జి సూచించారు. దీంతో 26వ తేదీన వాదనలు వినిపించేందుకు సిద్ధంగా ఉన్నామని సీబీఐ చెప్పింది. ఈ క్రమంలో ఈ కేసు తదుపరి విచారణను కోర్టు ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం 12:30 గంటలకు వాయిదా వేసింది.

## కంటోన్మెంట్ అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థిగా గైని నందిత

ఎన్నికలతోపాటు మే 13వ తేదీన కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉప ఎన్నిక జరగనుంది. గత ఏడాది కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న అనారోగ్యంతో చనిపోయారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అతని పెద్ద కూతురు లాస్య నందితకు బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చింది. ఆ ఎన్నికల్లో సెంటిమెంట్ వర్కవుట్ అయ్యింది. లాస్య నందిత విజయం సాధించారు. ఆ తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయారు.

## హోర్డింగ్‌లకు సంబంధించిన లెక్కలు చెప్పాల్సిందే

ప్రకారం ఎన్నికల ప్రచారంతో సంబంధం ఉన్న కరపత్రాలు, పోస్టర్లు, ప్లకార్డులు, బ్యానర్లపై ప్రచురుణ కర్త పేరు లేకుండా ముద్రించడానికి వీలులేదన్నారు. అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ప్రభుత్వ ఖర్చుతో రాజకీయ ప్రకటనలు ఇవ్వరాదని తెలిపారు. ప్రతి రాజకీయ పార్టీ తమ ప్రకటనలను ముందుగానే సర్టిఫికిషేన్ చేయించుకోవాలని ఎన్నికల సంఘం అధికారులు సూచించారు.

## భువనగిరి ఎంపి

గెలుపు కోసం ప్రజలను కలిసి నేరుగా ఓట్లు కోరాలని అన్నారు. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగ ఆముందుకు సాగాలన్నారు. మనం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజల ముందు పెట్టాలని సూచించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజగోపాల్‌రెడ్డి, లోక్‌సభ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతోపాటు ముఖ్యనాయకులు హాజరయ్యారు. భువనగిరిలో చామల కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపు కోసం నాయకులు , కార్యకర్తలు కృషి చేయాలని సీఎం కోరారు.

## కాంగ్రెస్‌ను పడగొట్టే ఖర్మ మాకు లేదు

మోదీ నా పెద్దన్న అంటారని ఎద్దేవా చేశారు. లిక్కర్ స్కామ్ జరగలేదని రాహుల్ అంటే లేదు లిక్కర్ స్కామ్ జరిగిందని రేవంత్ అంటున్నారని చెప్పారు. కాంగ్రెస్?లో రాహుల్, రేవంత్ రెండు నాలుకలు అని విమర్శించారు.ఖచ్చితంగా రేవంత్ రెడ్డి కేసులు తప్పించుకోవడం కోసం బీజేపీలో చేరుతారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక్క సీటు కూడా రాదన్న రేవంత్ రెడ్డి తాను విసిరిన ఛాలెంజ్ పట్ల సప్పుడు చేయలేదన్నారు. ఈటలకు ఓటు వేసినా ఇక్కడ ఉండరు.. హుజురాబాద్ వెళ్ళిపోతారని విమర్శనాస్త్రాలు సంధించారు. బీఆర్ఎస్ తరఫున బరిలో నిలిచిన లోకల్ అభ్యర్థి రాగిడిని గెలిపించాలని కోరారు. రాముడిని మొక్కుదాం.. బీజేపీని తొక్కుదాం.. అంటూ నినాదాలు చేశారు. రాముడి పేరు చెప్పుకుని రాజకీయం చేసే బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు.

## వర్షాకాలం ముగిసే వరకు నీటి ఎద్దడి


నిరంతరాయంగా నీటి సరఫరా జరిగేలా అద్భుతమైన టీమ్ వర్క్ చేసినందుకు జిల్లా కలెక్టర్లను ఆమె అభినందించారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు కలెక్టర్ల వద్ద తగినన్ని నిధులు అందుబాటులో ఉంచామని ఆమె అన్నారు. వర్షాకాలం ప్రారంభమయ్యే వరకు ఇదే విధమైన నిఘా కొనసాగించాలని, ప్రతిరోజూ పరిస్థితిని పర్యవేక్షించాలని ఆమె కలెక్టర్లను కోరారు. ప్రతి ఇంటికి సరిపడా నీటి సరఫరా ఉండేలా మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తాగునీటి పరిస్థితిని పర్యవేక్షించేందుకు నియమించిన ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించి నీటి సరఫరాలో జరుగుతున్న అంతరాయాల వివరాలను నేరుగా ప్రజల నుండి అడిగి తెలుసుకోవాలని ఆమె సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, దాన్యం శుభ్రపరిచే యంత్రాలు, టార్పాలిన్లు ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన మరమ్మత్తు పనులపై ఆమె ప్రస్తావిస్తూ. నిధులు కూడా విడుదలయ్యాయని, పనులు ప్రారంభించేందుకు ఎన్నికల సంఘం నుంచి అవసరమైన అనుమతులు కూడా రావడంతో పనులు వేగవంతం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ంా ష్ట్ర ం లో నెలకొన్న వేడిగాలులపై జిల్లా టాస్కోఫ్ర్స్ కమిటీలను ఏర్పాటు చేసి కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజరీ సిబ్బందికి అవగాహన కల్పించామన్నారు.

# పండుగపూట మంచినీటి కటకట

## – తాగునీరుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న మణుగూరు ప్రజలు
## – ముందస్తు చర్యలు చేపట్టని మణుగూరు మున్సిపల్ కమిషనర్

**పినపాక, ఏప్రిల్ 9, క్విక్ టు డే న్యూస్ :** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ ప్రాంత వాసులకు రెండు మూడు రోజులకు ఒకసారి మంచినీరు సప్లై చేస్తున్న మున్సిపల్ అధికారులు ఉగాది పండుగ రోజు పట్టణ ప్రజలకు మంచినీరు సరఫరా చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నాలుగు రోజులకు ఒకసారి గోదావరి లో ఉన్నటువంటి మోటార్లు కాలిపోవడం మంచినీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని మునిసిపల్ అధికారులు చెప్పడం సిగ్గుచేటని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముందస్తు ప్రాణాలికలు ఏమి చేపట్టకుండా ప్రజల దాహార్తిని తీర్చడంలో మున్సిపల్ అధికారులు విఫలమవుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. తెలుగు సంవత్సరాది యుగాది పండుగ రోజు పట్టణ ప్రజలకు కనీసం త్రాగునీరు అందించలేని మునిసిపల్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. పక్కనే ఉన్న గోదావరి లో నున్న నీటిని పట్టణ ప్రజలకు అందించడంలో పూర్తిగా అశ్రద్ధ వహిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల్లో రంజాన్ పండుగ సమీపిస్తున్న కూడా ఇలాగే మంచినీరు ప్రజలకు అందించకుండా మోటార్లు రిపేర్ లు చేసుకుంటూ కాలం వెల్లదీస్తారా అంటూ



మున్సిపల్ అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని తెలంగాణ స్టేట్ ఆర్డబ్ల్యూఎస్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా అధికారులకు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసినా కూడా చీమకుట్టనట్లు పట్టింపు లేకపోవడం గమనార్హం. చేదబావులలో భూగర్భ జలాలు అడగంటి పోయి నీటి కొరత తీవ్రంగ ఏర్పడుతుందని బాధను వ్యక్తం చేస్తున్నారు.ప్రతి సంవత్సరం వేసవికాలం సమీపిస్తున్నదంటే పట్టణ ప్రజలు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందే. ఈ నేపథ్యంలో మునిసిపల్ అధికారులు మణుగూరు పట్టణ ప్రజలకు రెండు రోజులకు ఓసారి మంచినీరు సరఫరా చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా ప్రతి సంవత్సరం పక్కనే ఉన్న గోదావరి లోనుండి మంచినీరు పట్టణ ప్రజలకు అందించడం లో అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారని తెలుస్తోంది. ఇప్పటికైనా మణుగూరు ప్రజలకు మంచినీరు సక్రమంగా సరఫరా చేసే విధంగా మణుగూరు మున్సిపల్ అధికారులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని పట్టణ ప్రజల దాహార్తిని తీర్చడంలో పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# జగన్‌ను భూస్థాపితం చేస్తేనే పీడవిరగడ

## తణుకు ఉమ్మడి ప్రచారంలో టిడిపి అధినేత చంద్రబాబు

**తణుకు,ఏప్రిల్10:** సీఎం జగన్ పాలనలో ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా మారాయని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని, జగన్‌ని భూస్థాపితం చేసి.. రాష్ట్రంలో చీకట్లను పారదోలుతామని స్పష్టం చేశారు. తణుకులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో కలిసి బాబు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..'నాకు అనుభవం ఉంది.. పవన్ కళ్యాణ్ కు పవర్ ఉంది. రాష్ట్రంలో అగ్నికి వాయువు తోడైంది.రాష్టానికి ఇక అన్నీ మంచి రోజులే. రాష్టాన్ని కాపాడుకోవడానికి మూడు పార్టీలు కలిశాయి. జెండాలు వేరైనా.. అజెండా ఒక్కటే. జగన్ ను భూస్థాపితం చేయడమే ప్రధాన లక్ష్యం. చీకటి పాలనను అంతం చేయడానికి ఓట్లు చీలకూడదని చెప్పిన మొదటి వ్యక్తి పవన్ కళ్యాణ్. యువత కన్నెర్ర చేస్తే జగన్ లండన్ కు పారిపోతాడు. జగన్ చేతిలో చిప్ప పట్టుకుని ఎక్కడికి పోతాడో అప్పుడే చెప్పను.. పవన్ కళ్యాణ్, నేను చేసి చూపిస్తాం. 2014 నుంచి 2019వరకు ఏం జరిగిందో అర్దం చేసుకోండి. ఇప్పుడు ఏం జరుగుతుందో తెలుసుకోండి. ఎన్నికల్లో గెలవడానికి జగన్ ముద్దులు పెట్టారు. హగ్గులిచ్చారు. ఇప్పుడు పిడి గుద్దులు కురిపిస్తున్నారు. ఏపీలోని ప్రతి పౌరుడిని అడుగుతున్నా. అభివృద్ధి కావాలా? సంక్షోభం కావాలా.. నిర్ణయించుకోండి.దగా పథకాలు కావాలా, దోపిడి లేని పథకాలు కావాలో మహిళలు ఆలోచించాలి. ఇక్కడ ఉన్న పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు రైతులకు కనీసం గోనెసంచులు ఇవ్వలేని స్థితిలో ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ÷లుపై మొదటి సంతకం పెడతాం. పేదల ఆస్తులు దొంగిలించిన ఏకైక నాయకుడు జగన్. జగన్ అయిదేళ్ల పాలనలో అప్పులు పెరిగాయి. ఏ ఒక్కరూ బాగుపడలేదన్నారు. ఒక్క జగన్ మాత్రం బాగుపడ్డారు. అధికారం అంటే దోచుకోవడమేనని జగన్ అనుకున్నారు. ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టే నేను, పవన్ కళ్యాణ్ స్వేచ్ఛగా తిరగగలుగుతున్నాం. అయిదేళ్ల పాలనలో మమ్మల్ని ఎన్ని ఇబ్బందులు పెట్టారో అందరికీ తెలుసు. వచ్చేనెల 13వ తేదీన మీరు ఇచ్చే తీర్పుతో తాడేపల్లిలో ఉన్న జగన్ కోట బద్ధలవ్వాలి. ఎన్నికల ముందు ఆయన ఎవరినైనా కలిశాడా. పరదాల చాటునే వెళ్ళారు. జగన్ వస్తున్నాడంటే పారిశ్రామిక వేత్తలు పారిపోతారు. నేను వస్తున్నానంటే, పారిశ్రామిక వేత్తలు తరలివస్తారు' అని బాబు అన్నారు.

# చంద్రబాబకు ఓటేస్తే పథకాలన్న మాయం

## పల్నాడు ప్రచారంలో సిఎం జగన్ పిలుపు

**పల్నాడు,ఏప్రిల్10:** జిత్తులమారి పార్టీలు మోసాలు, కుట్రలు చేస్తున్నాయంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. జిత్తులమారి చంద్రబాబు కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా 12వ రోజు బుధవారం సాయంత్రం పల్నాడు జిల్లా పిడుగురాళ్ల అయ్యప్పనగర్ బైపాస్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మనం సిద్దం సిద్ధం.. అంటే.. వారికి యుద్ధంగా ప్రతిధ్వనిస్తోందన్నారు. ఈ ఎన్నికలు జగన్‌కు, చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావు. ప్రజలకు, చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు. జగన్‌కు ఓటేస్తే.. ఇప్పుడున్న పథకాలు కొనసాగుతాయి. చంద్రబాబు అంటే ఎన్నికల ముందు గంగా.. అధికారం దక్కిన తర్వాత చంద్రముఖి. చంద్రబాబుకు ఓటేస్తే పేదవాళ్లు మోసపోతారు. ఇవి పేదల తలరాతను మార్చే ఎన్నికలు. మేం ఎప్పుడూ పేదల పక్షమే. జరుగుతున్న మంచి కొనసాగాలంటే జగన్‌కు ఓటేయాలి. బాబుకు ఓటేస్తే ఇప్పుడున్న పథకాలన్నీ ఆగిపోతాయి.. పచ్చమీడియా గాడిదను తీసుకొచ్చి గుర్రం అని ప్రచారం చేస్తాయని సీఎం జగన్ మండిపడ్డారు. అందుకే ఇవి కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావని.. మనం వేసే ఓటుతో మన తలరాతలు మార్చే ఎన్నికలు అని సీఎం జగన్ అన్నారు. గత 58 నెలలుగా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను భరోసా అని అన్నారు. ఇది జగన్ కు చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావని.. ప్రజలకు చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు అని అన్నారు. ఇందులో జగన్ పేదల పక్షపాతి అని అన్నారు. కాబట్టి, కుటుంబంలోని ప్రతి ఓటు వైఎస్ఆర్ సీపీకి వేయాలని పిలుపు ఇచ్చారు. ప్రతి ఒకరు లోతైన ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. జగన్ కు ఓటు వేస్తే ఇప్పుడు జరుగుతున్న మంచి అంతా కొనసాగుతుందని.. చంద్రబాబుకు ఓటు వేస్తే ఈ మంచి, పథకాలు అన్ని ఆగిపోతాయని అన్నారు. పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల సమీపంలో అయ్యప్ప నగర్‌లో వైఎస్ఆర్ సీపీ మేమంతా సిద్ధం పేరుతో భారీ సభ నిర్వహించారు. చంద్రబాబు అంటేనే ఎన్నికల ముందు గంగ. అధికారం దక్కిన తర్వాత చంద్రముఖి. లకలక అంటూ పేదల రక్తాన్ని తాగే చంద్రముఖి. చంద్రబాబు గురించి ఎల్లో మీడియా చేస్తున్న ప్రచారం చూద్దాం. వీరు ఎంత ప్రమాదకారి అంటే.. వీరు చంద్రబాబుతో కూడబలుక్కొని ఒక గాడిదను తీసుకొస్తారు. ఆ గాడిదను గుర్రం అంటూ పదే పదే ఊదరగొడతారు

# రంజాన్ శుభాకాంక్షలు

**రంజాన్ పండుగ (ఈద్-ఉల్-ఫితర్) ను పురస్కరించుకొని రాష్ట్ర ముస్లిం సోదర, సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలిపిన: మంత్రి కొండా సురేఖ**



**10 ఏప్రిల్, 2024. వరంగల్ న్యూస్ :** రంజాన్ పండుగ (ఈద్-ఉల్-ఫితర్) ను పురస్కరించుకొని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా చేపట్టే ఉపవాస దీక్షలు, ఖురాన్ పఠనం, పేదవారికి దానం వంటి కార్యక్రమాలు స్వీయ క్రమశిక్షణను, జీవితం పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగిస్తాయని మంత్రి అన్నారు. మనుషుల్లో సహనం, కరుణ, త్యాగం, పరోపకారం వంటి మానవీయ విలువలను రంజాన్ పండుగ పెంపొందిస్తుందని మంత్రి తెలిపారు. ముస్లింల సంక్షేమానికి, వారి వికాసానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. తెలంగాణ గంగా జమునా తెహ జీబ్ ను కాపాడుకోవటంలో ప్రజలంతా కుల, మతాలకు అతీతంగా ఏకమై విద్వేష రాజకీ యాలకు బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా మంత్రి సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు. అల్లా దయతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు...

# విశాఖ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా సత్యారెడ్డి

## అనకాపల్లి లోక్‌సభ అభ్యర్థిగా వేగి వెంకటేశ్

**విశాఖపట్టణం,ఏప్రిల్10**: కాంగ్రెస్ పార్టీ తరపున శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల రెండో జాబితాను అధిష్ఠానం మంగళవారం ప్రకటించింది. ఈ మేరకు అభ్యర్థుల జాబితాను కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ ప్రకటించారు. విశాఖ ఎంపీ స్థానంతోపాటు భీమిలి, దక్షిణం, గాజువాక అభ్యర్థులను ప్రకటించారు. ఎంపీ స్థానాన్ని సినీ నిర్మాత పులుసు సత్యనారాయణ రెడ్డి (సత్యా రెడ్డి)కి కేటాయించారు. ఆయన స్వస్థలం గుంటూరు జిల్లా. విశాఖలో స్థిరపడ్డారు. తెలుగు సేన పార్టీని స్థాపించి.. తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. ఆయన ఇప్పటివరకు ఉద్యమ నేపథ్యమున్న 53 సినిమాలు నిర్మించారు. ఉక్కు నిర్వాసితులతో దిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ 'ఉక్కు సత్యాగ్రహం' సినిమా చిత్రీకరించారు. అందులో స్టీల్‌ప్లాంట్ ఉద్యమనేతగా, కథానాయకుడి పాత్ర పోషించడంతోపాటు ఆ సినిమాకు నిర్మాణ, దర్శకత్వ బాధ్యతలు వహించారు. అందులో ప్రజా గాయకుడు, దివంగత గద్దర్ కూడా నటించారు. అనకాపల్లి లోక్‌సభ అభ్యర్థిగా వేగి వెంకటేశ్‌ను కాంగ్రెస్ రంగంలోకి దింపింది. ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యుడిగా, పీసీసీ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఈయన తండ్రి బాబూరావు కాంగ్రెస్‌లో పనిచేశారు. పార్టీకి వీరు చేసిన సేవలను దృష్టిలో ఉంచుకుని వెంకటేశ్‌ను ఎంపీ అభ్యర్థిగా ప్రకటించారు.

# 23న మరిడి మహాలక్ష్మి జాతర

## వైభవంగా నిర్వహిస్తామన్న అయ్యన్న

**నర్సీపట్నం,ఏప్రిల్10:** నర్సీపట్నంలో ఈ నెల 23న మరిడి మహాలక్ష్మి జాతర వైభవంగా నిర్వహిస్తామని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. పట్టణ ప్రముఖులతో మాట్లాడుతూ.. మూడేళ్లకోసారి జరిగే మరిడిమాంబ జాతరను ఈసారి నిబంధనలు ఒప్పుకొన్నా.. ఒప్పుకోకున్నా నిర్వహించి తీరుతామన్నారు. అమ్మవారి నగలు సోదరుడు జెమీలు వద్ద ఉన్నాయి. వాటిని గత పండగకు ఇవ్వలేదు. ఈసారి అలంకరించకపోతే పోలీసులకు ఫిర్యాదు చేస్తానన్నారు. విజయ్ మాట్లాడుతూ.. నూకాంబిక అమ్మవారి ఆలయ పునరుద్ధరణకు రుత్తల లచ్చాపాత్రుడు కుటుంబీకులు రూ.10 లక్షలు ఇస్తే రూ.40 లక్షలు ప్రభుత్వం ఇచ్చిందన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా జాతరలో గరగల ఊరేగింపు ఆగదని స్పష్టం చేశారు. పట్టణానికి చెందిన పలువురు మాట్లాడుతూ ఇది ఊరి పండగ.. అందరం కలిసి ఘనంగా నిర్వహిద్దామన్నారు.

# కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు

## హనుమంత వాహనంపై దర్శనమిచ్చిన స్వామి

**తిరుపతి,ఏప్రిల్10:** తిరుపతి కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారు హనుమంత వాహనంపై దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించారు. అనంతరం సీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరాములవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. రాత్రి 7 నుంచి 8.30 గంటల వరకు గజ వాహనంపై రాములవారు దర్శనమిస్తారని వేద పండితులు వివరించారు. మరోవైపు తిరుమలలో భక్తులరద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు నేరుగా క్యూలైన్లో నిలబడి దర్శనం చేసుకుంటున్నారు. టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 55,756 మంది భక్తులు దర్శించుకోగా 17,866 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 2.71 కోట్లు వచ్చిందన్నారు.

## కెటిఆర్ పోస్ట్‌కు సమంత కామెంట్ - వైరల్‌గా మరిన పోస్ట్

**హైదరాబాద్,ఏప్రిల్10:** బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ సోషల్ మీడియాలో చాలా యాక్టీవ్‌గా ఉంటారు. రాజకీయ పరంగానే కాదు.. సామాజికం గా, అత్యవసరమైన వారి అభ్యర్థనలకు సైతం స్పందిస్తుంటారు. అయితే, తాజాగా కేటీఆర్ ఓ ఇంట్రస్టింగ్ పోస్ట్ చేశారు. ఆ పోస్ట్‌కు సినీ నటి సమంత కామెంట్ చేశారు. దాంతో ఆ పోస్ట్ కాస్తా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సమంత కామెంట్‌కు నెటిజన్లు సమాధానాలు ఇస్తున్నారు. తెలంగాణలో బీఆర్‌ఎస్ అధికారం కోల్పోయిన తరువాత కేటీఆర్.. నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలు సైతం ఉండటంతో నిత్యం సభలు, సమావే శాల్లో పాల్గొంటున్నారు. మరోవైపు.. అధికార పక్షం నుంచి వస్తున్న విమర్శలు, ఆరోపణలు, కేసులను ఎదుర్కొంటూ బిజీ బిజీగా గడిపేస్తున్నారు. ఈ క్రమంలో ఇన్‌స్టాగ్రమ్‌లో కేటీఆర్ ఒక ఫోటో షేర్ చేశారు. చుట్టూ జనాల మధ్య తాను చిరునవ్వులు చిందిస్తూ ఉన్న ఫోటోను పోస్ట్ చేశారు కేటీఆర్. ఆ ఫోటోకు క్యాప్షన్ కూడా పెట్టారు. 'జీవితం మిమ్మల్ని ఎలాంటి పరిస్థితు ల్లోకి నెట్టినా.. చిరునవ్వుతో ఎదుర్కోవాలి' అంటూ క్యాప్షన్ పెట్టారు. కేటీఆర్ ఫోటోకు ఫస్ట్ కామెంట్ సమంత చేసింది. కేటీఆర్ షేర్ చేసి ఫోటోను లైక్ చేయడమే కాకుండా.. ఆ ఫోటో కు 'నమస్తే' ఎమోజీని కామెంట్‌గా పెట్టింది సమంత. దీంతో ఈ ఫోటో కాస్తా వైరల్ అయ్యిం ది. సమంత కామెంట్‌పై నెటిజన్లు రకరకాల కమెంట్స్, అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

## శివాలయ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 10//**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఉన్న మజీద్-ఏ-బిలాల్ మస్జిద్ నందు మహబూబ్ అహ్మద్ మత గురువు అధ్యక్షతన రంజాన్ నెల రోజులు నిష్ఠ తో నమాజ్ పట్టిస్తారు. పవిత్ర రంజాన్ మాసం ముగింపును పురస్కరించుకొని శివాలయ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా మారగాని. శ్రీనివాసరావు మాట్లాడుతూరంజాన్ నెలలోముస్లిం అందరూ కఠిన ఉపవాస దీక్షలను పాటిస్తారు. నమాజ్ చేసే సమయంలో పవిత్ర ఖురాన్ చదివి, అల్లాను ఆరాధిస్తారు. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం, రంజాన్ మాసం తొమ్మిదో నెల. పదో నెల షవ్వాల్. ఈ నెల ప్రారంభ రోజున ప్రపంచవ్యాప్తంగా రంజాన్ పండుగను జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో ఈసారి ఈద్ జరుపుకోవడానికి అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ముస్లింలకు ఏప్రిల్ 10 న నెలవంక దర్శనం అయ్యింది. అనంతరం ఇస్లామిక్ క్యాలెండర్ హిజ్రీ ప్రకారం, ఒక నెల 29





లేదా 30 రోజుల పాటు ఉపవాస దీక్షలు చేసిన నేపథ్యంలో గత నెల మార్చి11న ఉపవాస దీక్షలు ప్రారంభించిన ముస్లింలకు శివాలయ వ్యవస్థాపకులు మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది లాగే రంజాన్ 30 రోజులు పూర్తయినప్పటికీ, బుధవారం నెల వంక కనిపించిన సందర్భంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. చంద్రుడు రాక తో రంజాన్ పండుగ వాతావరణం ఏర్పడింది. ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం, ఈద్-ఉల్-ఫితర్‌కి ఎంతో ప్రాముఖ్యత ఉందని దీన్నే (ఈద్ ఉల్ ఫీతర్) లేదా రంజాన్ అంటారు. అని ఈ నెలవంక చంద్రుడు రాక తో పండుగ పవిత్ర రంజాన్ మాసం ముగింపుతో శుభ పండగ వాతావరణం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోషేక్ బాషా, షేక్ ఇమ్రాన్, షేక్ జాన్ పాషా, షేక్ మాజీద్ ,షేక్ సోను ,షేక్ బుడెన్, షేక్ అజ్జు ,షేక్ సజ్జు ,ముస్లిం పెద్దలు,మహిళలు ,పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఇరుకున పడ్డ బిజెపి ఎంపి అభ్యర్థి

## ప్రచారంలో మహిళకు ముద్దు విమర్శలు గుప్పించిన తృణమూల్

**కొల్‌కత్తా,ఏప్రిల్10:** బెంగాల్ సిఎం దీదీ ఇలాకాలో కమలం పార్టీ ఇరుకున పడింది. ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం చేస్తూ.. ఓ మహిళకు ముద్దు పెట్టాడు. దాంతో బీజేపీపై దాడి కోసం ఎదురు చూస్తున్న అధికార తృణముల్ కాంగ్రెస్ పార్టీకి.. అవకాశం అంది వచ్చినట్లు అయింది. అంతే ముద్దు ఘటనతో బీజేపీపై సోషల్ మీడియా వేదికగా దీదీ పార్టీ విమర్శలు గుప్పిస్తోంది.లోక్‌సభ ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. దీంతో పశ్చిమ బెంగాల్‌లోని ఉత్తర మాల్దా లోక్‌సభ నుంచి ప్రస్తుత ఎంపీ కగేన్ ముర్ముకు బీజేపీ మరోసారి అవకాశం ఇచ్చింది. దాంతో ఆయన ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆ క్రమంలో సోమవారం సదరు లోక్ సభ నియోజకవర్గ పరిధిలో చంచల్ సమీపంలోని శ్రీహిపుర్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. అయితే అక్కడి స్థానిక మహిళ బుగ్గపై ముర్ము ముద్దు పెట్టారు. అందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేశాయి. అయితే ఇప్పటికే సందేశ్ కాలీ ఘటనలో అధికార తృణముల్ కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటుంది. అలాంటి వేళ బీజేపీ నాయకుడు మహిళను ముద్దు పెడుతోన్న ఫోటోలు వైరల్ కావడంతో.. దీదీ పార్టీ నాయకులు ఆగమేఘాల మీద రంగంలోకి దిగిపోయారు. ఈ క్రమంలో బీజేపీపై దీదీ పార్టీ నాయకులు ఘాటైన విమర్శలు గుప్పించారు. ఆ పార్టీలో మహిళ వ్యతిరేక రాజకీయ నాయకులకు కొదవ లేదన్నారు.ఇదే ఘటనపై మాల్దా జిల్లా టీఎంసీ ఉపాధ్యక్షుడు దులాల్ సర్కార్ సైతం స్పందించారు. ఈ ఘటనను ఖండించారు. ఇది బెంగాల్ సంస్కృతికి వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఇలాంటి పనులు చేసి ఓట్లు అడుక్కుంటున్నారంటూ బీజేపీ నాయకులపై విరుచుకు పడ్డారు. అయితే ఎవరు కావాలో నిర్ణయించు కోవాలంటూ ఆయన ప్రజల విజ్ఞతకే వదిలేశారు. అయితే మహిళకు ముద్దు పెట్టిన ఘటనపై బీజేపీ ఎంపీ అభ్యర్థి ముర్ము స్పందించారు. ముద్దు పెట్టిన మహిళ.. చిన్న పిల్ల అని చెప్పారు. అమెకు ముద్దు పెట్టడం వెనుక ఎలాంటి కుట్ర లేదన్నారు. అయితే తాను ముద్దు పట్టిన ఘటనపై అధికార తృణముల్ కాంగ్రెస్ పార్టీ నానా యాగీ చేస్తుందని విమర్శించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తానని ముర్ము ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మరోవైపు ఈ ముద్దు ఘటనపై రాజకీయంగా రచ్చ రచ్చ జరుగుతోంది. దీంతో ముద్దు పెట్టించుకొన్న మహిళ సైతం స్పందించింది. ఆయన తనను తన సొంత కుమార్తెగా భావించి ముద్దు పెట్టారని పేర్కొంది. అందులో ఇబ్బంది ఏముందని ప్రశ్నించింది. అయితే ఈ ఘటనకు సంబంధించిన ఫోటోను ప్రజలు.. సోషల్ మీడియాలో వైరల్ చేస్తుండడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది వారి మురికి మనస్తత్వానికి నిదర్శనమని ఆమె అభివర్ణించింది. బీజేపీ ఎంపీ ముర్ము.. తనను కుమార్తెగా భావించారని.. అందుకే ఆయన తనను ప్రేమతో ముద్దు పెట్టారని చెప్పింది. తన తల్లిదండ్రులు ఉన్న సమయంలోనే ఆయన తనకు ముద్దు పెట్టారని గుర్తు చేసింది. అదే సమయంలో ఈ ఫోటో తీశారని ఆ మహిళ స్పష్టం చేసింది. బెంగాల్ లోఎని నార్త్ మాల్దా లోక్ సభకు బీజేపీ ఎంపీ ఖగేన్ ముర్మ్మా పోటీచేస్తున్నారు. ఏప్రిల్ 8 ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. తన నియోజకవర్గ పరిధిలోని శ్రిహిపూర్ గ్రామంలో ప్రచారానికి వెళ్లారు. ఈ క్రమంలో ఓ యువతి చెంపపై ముద్దు పెట్టారు. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాజకీయంగా పెద్ద దుమారం రేపుతోంది. దీనిపై ట్విట్టర్లో స్పందించిన తృణమూల్ కాంగ్రెస్ పార్టీ బెంగాలీ మహిళలపై వేధింపులు ఆపాలని సూచించింది. బీజేపీ అభ్యర్థులు చేష్టలు ప్రచారంలోనే ఇలా ఉంటే..అధికారంలోకి వస్తే ఇంకా ఎలా ఉంటాయో ఆలోచించుకోవాలని విమర్శలు చేసింది.

## మోడీ గ్యారెంటీ అంటే

# జైలుకు పంపడమేనా!



మోడీ గ్యారెంటీ అంటే...విపక్ష నేతలను జైళ్లకు పంపించడమేనని బెంగాల్ సిఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు సత్యదూరం కాదు. జార్ఖండ్ సిఎం హేమంత్ సోరెన్, కేజ్రీవాల్ అరెస్ట్ తరవాత విపక్షాల్లో కొంత భయం వచ్చింది. అయితే తప్పులు చేయనిదే ఇడి, సిబిఐ ఏమీ చేయలేవని తెలుసుకోవాలి. అలాగే చట్టాలకు తాము అతీతం అన్న భ్రమలను పాలకులు వీడాలి. ఢిల్లీ హైకోర్టు కేజ్రీవాల్ విషయంలో ఇదే వ్యాఖ్య చేసింది. సిఎం అయినంత మాత్రాన అవినీతి కేసుల్లో తప్పించుకోలేరని, అందిరిలాగే సిఎంకు కూడా చట్టం వర్తిస్తుందని తెలిపింది. అవినీతి చర్యలకు పాల్పడే వారు ఎంతటి ఉన్నతస్థానంలో ఉన్నా శిక్షకు గురి కావాల్సిందే. జగన్, కెసిఆర్ విషయంలోనూ అవినీతి కేసులను తవ్వి తీయాల్సిందే. అలాగే విపక్షాలు కూడా విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయి. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అప్పులు చేసి, ఆస్తులు కూడబెట్టామని ప్రగల్భాలు పలుకుతున్నాయి. వేలకోట్ల అక్రమంగా సంపాదించి వ్యక్తిగత ఖజానాను నింపుకుంటున్నాయి. తమ ముందున్న అన్ని మార్గాలను ఇందుకు వేదికగా చేసుకుని అక్రమాలకు పాల్పడుతున్నాయి. ఇందకు ప్రత్యక్ష ఉదాహరణ తెలుగు రాష్ట్రాలని చెప్పవచ్చు. తెలంగాణను లూటీచేసి, అప్పుల పాలు చేసిన కెసిఆర్ అధికారం కోల్పోవచ్చు గాక..చేసిన నష్టం పూడ్చుడ మెలా అన్నది కూడా ముఖ్యమే. ఎపిలో ఇంతకంటే దారునమైన పరిస్థితితులు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రాంతీలయ పార్టీల నేతలు చేస్తున్న అక్రమాలను నిలదీసేదెవరన్నదే ముఖ్యం. నిలదీయడమే కాదు.. అప్పులను ఎలా కడతారు..ఎవరు కడతారన్నది కూడా ముఖ్యమే. అధికారం అనుభవించి, అప్పులు చేసిన వారు జవాబుదారీ తనం లేకుండా పోతే ఎలా? ఇకపోతే ప్రతిపక్షాలను వెంటాడే ముందు అధికార పక్షంలో అవినీతి జలగలను కూడా వదిలించాలి. అప్పుడే మోడీ చర్యల నిజాయితీ తెలుస్తుంది. ప్రతిపక్షం లేని ప్రజాస్వామ్య వ్యవస్థను సృష్టించడం సాధ్యం కాదు. తెలంగాణలో కెసిఆర్ కూడా ఇలాగే చేసి దెబ్బ తిన్నారు. విపక్ష కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలను అణగదొక్కితే తమకు తిరుగులేదని భావించారు. కాంగ్రెస్ ముక్త భారత్ కోసం మోడీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వం వేయని ఎత్తులు లేవు. ఆర్థికంగా ప్రతిపక్షం పీకనొక్కడం ద్వారా కాంగ్రెస్ ముక్త్ భారత్' అన్న మోడీ 'కల' నెరవేర్చు కునేందుకు పన్నాగం పన్నుతూనే ఉన్నారు. దీంతో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు రూపాయి పుట్టకుండా చేశారు. ఖాతాలను స్తంభింప చేశారు. దేశంలో అధికార పక్ష నేతల నుంచి కార్పొరేట్ సంస్థల అధి నేతల వరకు ఎంతో మంది పన్నుఎగవేత దారులున్నారు. అంతెందుకు నిన్నగాక మొన్న నీరవ్ మోడీ ఆస్తులు వేలానికి లండన్ కోర్టు అనుమతి ఇచ్చింది. ఇలా పన్నులు ఎగవేస్తున్న నేతల చిట్టా తీయాలి. మన దేశానికి చెల్లించాల్సిన పన్ను బకాయి లెంతగా ఎగవేశారన్నది కూడ ఆపారిపోయిన వారి విషయంలో లెక్కలు వేయాలి. దేశం వదిలి పారిపోయిన విజయ్ మాల్యా లాంటి వారిని ఎందుకు ఇంక ఉపేక్షిస్తున్నామో తెలుసుకోవాలి. కార్పోరేట్ కంపెనీటలకు పన్నులు మాఫీ చేయడం వంటి చర్యలు సహించరానదిగా భావించాలి. అలాంటి వారిని వదిలేసి దేశంలో అనేకులపైన దాడులు చేస్తున్నారు. రాజకీయ పార్టీలకు జరిమానాలు విధిస్తూ, నోటీసులు మీద నోటీసులు జారీ చేయడం దేనికి సంకేతం? అంటే..మమతా బెనర్జీ చెప్పినట్లుగా విపక్షాలను బొక్కలో తోయమడే తమ లక్ష్యమని నిరూపించుకుం టున్నాని అనుకోవాలి. 370 సీట్లు గ్యారంటీ అంటూ మోడీ లెక్కలు వేయడం వెనకా ఈ కుట్ర దాగివుందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. మొత్తంమీద కాంగ్రెస్‌కు సంబంధించిన 11 బ్యాంకు ఖాతాలను స్తంభింప చేసింది. ఎన్నికలు జరగనున్న సమయంలో ఇలా ప్రధాన ప్రతిపక్ష పార్టీ బ్యాంకు ఖాతాలు జప్తు చేయడం అంటే ఆ పార్టీని ఆర్థికంగా నిస్తేజం చేయడమే. అంటే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ తమ నాయకుల పర్యటన కోసం కనీసం రైలు టికెట్లు కొనే స్థితిలో కూడా లేకుండా చేయాలని మోడీ ప్రభుత్వం కుట్రగా ఉందిన రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు గమనార్హం. లెక్కలు చూపడంలో కాం గ్రెస్ అలస్యం చేసిన మాట వాస్తవం. అయితే పద్దతి ప్రకారం, చట్టం ప్రకారం కాగ్రెస్‌పై చర్యలు తీసుకుని ఉంటే విమర్శలు రావు. 2017-18 నాటి లెక్కలు చూపనందుకు కూడా కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను జప్తు చేశారని రాహుల్ తెలిపారు. నిజానికి రాజకీయ పార్టీలు ఆదాయం పన్ను లెక్కలు కరెక్ట్‌గా చూపాలి. లెక్కలు ఆదాయపు పన్ను శాఖకు అందజేయాలి. ఈ విషయంలో కాంగ్రెస్ పొరపాటు చేసిందనే అనుకున్నా బ్యాంకు ఖాతాలు జప్తు చేయించడానికి ఎన్నుకున్న సమయం ప్రభుత్వ ఉద్దేశం ఏమిటో స్పష్టంగానే తెలుస్తోంది. ఇంత తీవ్రమైన చర్య తీసుకోవడం వెనక విపక్షాలను ఎన్నికల సమయంలో ఆర్థికంగా దెబ్బచేయాలన్న కుట్ర దాగి ఉందను కోవడానికన్నా మించిన కారణం ఏమీ కనిపించడం లేదు. ప్రజాస్వామ్యం గొంతునొక్కడానికే తమ బ్యాంకు ఖాతాలు జప్తు చేశారని కాంగ్రెస్ ఆక్రోశిం చింది. కాంగ్రెస్ విషయంలోనో, వామపక్షాలపైనో ఈ దుర్నీతికి పాల్పడిందని సరిపెట్టుకోవడానికి వీల్లేదు. తప్పు చేసిన వారిని శిక్షించండంలో వెనకాడవద్దు. ప్రజాస్వామ్యంలో విశ్వాసం ఉన్న వారందరూ తీవ్రంగా పట్టించు కోవలసిన అంశమిది. ఎన్నికల బాండ్లలో బీజేపీ బండారం బయట పడిన వెనువెంటనే కేంద్రం కాంగ్రెస్‌పై ఆదాయ పన్నుశాఖ ను ఉసిగొల్పిందన్న విమర్శలూ ఉన్నాయి.

ఎన్నికల ముంగిట లెక్కా పత్రం,హద్దూ పద్దూ లేని జరి మానాలు విధించి ప్రతిపక్షాలను ఎన్నికల ప్రచారం కూడా చేసుకో నీయకుండా ముందే ముందరి కాళ్లకు బంధాలు వేస్తోంది. మరో వైపు జార్ఖండ్ సీఎం సోరెన్, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌లను అరెస్టు చేయడం,ఇతరులను దర్యాప్తుల పేరుతో వేధించడం, ఇదంతా గమనిస్తే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా కమలదళం వేస్తున్న ఎత్తుగడలుగా భావించాలి. చట్టం అందరికీ ఓకేలా ఉండాలి. అందరినీ ఒకేలా చూడాలి. అధికార, విపక్షం అన్న విభేదాలు అస్సలు రాకూడదు. అవినీతి విషయంలో కూడా అందరినీ ఒకే గాటన కట్టాలి. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం మనగలుగుంది.

## మోడల్ స్కూల్లో ఉపాధ్యాయురాలు ఆత్మహత్యాయత్నం



**వరంగల్ :** ఖానాపురం మండలం బుధరావుపేట శివారులోని మోడల్ స్కూల్లో ఉపాధ్యా యురాలు ఆత్మహత్యాయత్నం.తోటి ఉపాధ్యా యుల వేధింపుల వల్లే ఆత్మహత్యకు పాల్పడిందంటున్న బంధువులు.నర్సంపేటలోని జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఉఫాధ్యాయురాలు హారిక.

## హైదరాబాద్ నగరం లో ట్రాఫిక్ ఆంక్షలు

### నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్ న్యూస్ ఏప్రిల్ 10 :** రంజాన్ పండుగ సందర్భంగా నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఉదయం 8 నుంచి 11.30 గంటల వరకు మీరాలం ట్యాంక్ ఈద్గా, హాకీ గ్రౌండ్, మాసబ్‌ట్యాంక్ పరిసరా లలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆ సమయంలో వాహన దారులు ప్రత్యామ్నాయ రూట్లలో వెళ్లాలని సూచించారు.మీరాలం ఈద్గా ప్రార్థ నలకు వచ్చే వారి వాహనా లను పురానా పూల్, కామా టిపుర, కిషన్‌బాగ్, బహదూ ర్‌పురా ఎక్స్ రోడ్స్ నుంచి అనుమ తిస్తారు.ఈ సమయంలో సాధారణ వాహనదారులను బహదూ ర్‌పురా ఎక్స్‌రోడ్స్ నుంచి ఈద్గా వైపు అనుమతి ఉండదు. ఈ వాహనాలను బహదూర్‌పురా క్రాస్ రోడ్డు వద్ద కిషన్‌బాగ్, కామాటి పుర వైపు మళ్లిస్తారు.ఇక్కడికి వచ్చే వాహనాలు జూ పార్కు వద్ద, మసీద్ అల్హా ఓ అక్బర్‌కు ఎదురుగా ఉన్న బహిరంగ స్థలంలో పార్కింగ్ చేయాలి. శివ రాంపల్లి, దానమ్మ హాట్స్ నుంచి ఈద్గా వైపు వచ్చే వాహనాలను దానమ్మ హాట్స్ చౌరస్తా నుంచి అనుమతిస్తారు.ఈ సమయంలో సాధారణ వాహనదారులకు ఈద్గా వైపు అనుమతి ఉండదు. ఈ వాహనాలను దానమ్మ ఎక్స్‌రోడ్స్ నుంచి శాస్త్రీపు రం, ఎన్ఎస్ కుంట వైపు మళ్లిస్తున్నారు.బిఈ వాహనాలకు మోడ్రన్ సామిల్ పార్కింగ్ పక్కన, ఇద్గా మైదాన్‌కు ఎదురుగా మెయిన్ రోడ్డుపై, మీరాలం ఫిల్టర్ బెడ్, మీరాలం ఫిల్టర్ బెడ్‌కు పక్కన ఉన్న ఖాళీ స్థలం, దానికి ఎదురుగా ఉన్న సుఫీ కార్స్, యాదవ్ పార్కింగ్ కార్లు వద్ద పార్కింగ్ చేసుకోవాలి. కాలాపత్తార్ వైపు నుంచి ఈద్గాకు వెళ్లే వాహనాలు.. కాలాపత్తార్ లా అండ్ ఆర్డర్ పోలీస్‌స్టేషన్ నుంచి వెళ్లాలి. సాధారణ వాహనాలు పీఎస్ వద్ద నుంచి మోచీ కాలనీ, బహదూర్‌పురా, శంషీర్‌గంజ్, ఎన్‌కే కుంట వైపు వెళ్లాలి. వాహనాలను బయ్యా పార్కింగ్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు వద్ద పార్కింగ్ చేయాలి.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన గిరిబాబు



**జూలూరుపాడు ఏప్రిల్,10:** బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, వైరా నియోజకవర్గ నాయకులు లాకావత్ గిరిబాబు ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నెల రోజులు ఉపవాస దీక్షలు చేసి జరుపుకునే పవిత్రమైన పండుగ రంజాన్ పండుగ అన్నారు. సహనం, పరస్పర ప్రేమ, శాంతి ప్రబోధించిన రోజుగా రంజాన్ పండుగ జరుపుకుంటారన్నారు. అల్లా సర్వమానవాళికి ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రజలందరికీ జీవితాల్లో వెలుగు నింపాలని అన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికునికి ఆర్థిక సాయం

**జూలూరుపాడు ఏప్రిల్,10:** చిట్టి బొమ్మల గోపికి , ఏఐటీయూసీ (భవన నిర్మాణ కార్మిక సంఘం) ఆర్థిక సహాయంఅందజేశారు. పాపకొల్లు గ్రామానికి చెందిన చిట్టి బొమ్మల గోపి ఇటీవల కాలంలో తాపీ పని పనిచేస్తుండగా పరంజి పైనుంచి పడి తీవ్రస్థాయిలో



గాయాలయ్యాయి, బుధవారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబ సభ్యులకు ఏఐటీయూసీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం మండలాధ్యక్షుడు, సిలువేరి నరసింహారావు(పండు మేస్త్రి), ఉపాధ్యక్షుడు పురేటి సత్యనారాయణ, సెక్రెటరీ, ఎస్కే కరీముల్లా, బలుగూరు నరసింహారావు, పోగులు వెంకటేశ్వర్లు, చింతపట్ల కృష్ణ భూక్య రమేష్, ఆర్థిక సహాయం అందించారు.

# నేడు రంజాన్ పండుగ

## రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా మైనార్టీ నాయకుడు షేక్ గఫార్

**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 10//**
అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని మైబునగర్ గ్రామ వాసి అయినా జిల్లా మైనారిటీ నాయకుడు షేక్ గఫార్ ని రంజాన్ పండుగ ప్రత్యేకత, ప్రాముఖ్యత గురించి వివరణ కోరగా వారు ఇలా తెలియపరిచారు. పండుగ అది ఏ మతానికి సంబంధించినదైనా సరే దాని వెనుక ఒక సందేశం దాగి ఉంటుంది. మానవాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే రంజాన్ త్యాగం, శాంతి, సహనం, నిబద్ధతతో ఉండాలని సందేశం ఇస్తుంది. రంజాన్ పండుగ అనగానే అందరి మనసుల్లో మెదిలేది ముస్లిం సోదరుల ఉపవాసాలు, ఘుమఘుమలాడే బిర్యానీ, హలీమ్, షీర్ కుర్మా. ఇవన్నీ పోషకాహారమే. పండుగ దగ్గరపడుతున్న కొద్దీ దూరంగా ఉన్న బంధువులు ఇళ్లకు వస్తారు. ఒకరికొకరం అన్నట్లు కలిసి పండుగ చేసుకుంటారు. ఇంతటి ప్రాముఖ్యత ఉన్న ఈ పండుగ విశిష్టత గురించి ప్రత్యేక కథనం. పండుగలు మన జీవన ప్రవంతిలో భాగమై మన సంస్కృతి వికాసానికి దోహదం చేస్తాయి. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్లో తొమ్మిదవ నెల అయిన 'రమదాన్' లో ముస్లింల పవిత్ర గ్రంథం ఖురానును సల్లాలాహు వైలేహుం ముహమ్మద్ ప్రవక్త రచించారు. ముస్లింలు చంద్రమాన కేలండర్ను అనుసరిస్తారు. రంజాన్ మాసంలోనే జరుపుకునే ఈ పండుగకు మరో పేరు 'ఈద్ ఉల్ ఫిత్ర'. దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైన నెలగా భావిస్తారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే 'రంజాన్' మాసం విశిష్టత. ఈ నెలంతా ముస్లింలు విధిగా ఉపవాసాలు ఆచరిస్తారు. ఉదయం సూర్యోదయానికి ముందు నుంచి సాయంత్రం సూర్యాస్తమయం వరకూ ఈ దీక్ష ఉంటుంది. ఈ సమయంలో పచ్చి మంచి నీళు కూడా తాగకుండా నిష్టగా ఉంటారు. ఉపవాసకాలంలో వారు రెండు సార్లు ఆహారాన్ని స్వీకరిస్తారు. వాటిని సహరి, ఇఫ్తార్గా పిలుస్తారు. ఇఫ్తార్ అనేది సూర్యాస్తమయం తర్వాత తీసుకునే ఆహారం. సహరి అంటే తెల్లవారుజామున తీసుకునే ఆహారం. ప్రపంచవ్యాప్తంగా ఉపవాస సమయాల్లో వ్యత్యాసం ఉంటుంది. దక్షిణార్ధ గోళంలో సూర్యుని వంపు భూమధ్య రేఖకు దగ్గరగా ఉండే ప్రాంతాలకు దూరంగా ఉండటంలో ఉత్తర ప్రాంతాల్లో



ఎక్కువ సమయం ఉపవాసం పాటించాల్సి ఉంటుంది. రంజాన్ నెల ముగుస్తూనే 'షవ్వాల్' నెలవంక ప్రత్యక్షమవుతుంది. దాంతో ముస్లిం సోదరులు ఉపవాస వ్రతాన్ని విరమించి, మరుసటి రోజు 'ఈద్ ఉల్ ఫితర్' పండుగను భక్తిశ్రద్ధలతో సంతోషానందాలతో జరుపుకుంటారు. ఆ రోజు సాయంత్రం తమ కుటుంబ సభ్యులను,బంధువులను పిలుచుకుని ఇఫ్తార్ విందు ఆరగిస్తారు. అంతేగాదు ఈ మాసంలో దాన ధర్మాలు, పేదలకు ఆహారం అందించడం వంటివి తప్పక చేస్తారు.

ఇఫ్తార్ విందు, కుల, మత భేదాలు లేకుండా పేద, ధనిక అనే తారతమ్యాలు చూడకుండా అందరూ కలిసిమెలసి ఉండాలని కోరుకుంటూ రంజాన్ రోజు ముస్లిం సోదరులు ప్రార్థనలు చేస్తారు. ఈద్గాలో బారులు తీరి, నమాజు చేస్తారు. కొత్త వస్త్రాలు, పరిమళ ద్రవ్యాలతో ఆ ప్రాంతం అంతా ఆహ్లాదకరంగా ఉంటుంది. ఇతర మతస్తులు ఎదురైనా ఒకరి నొకరు సహృదయాలతో, సద్భావనలతో ఆలింగనం చేసుకుంటారు. ప్రత్యేకంగా సేమ్యాతో చేసిన ఖీర్ ఒకరి కొకరు తినిపించుకుంటారు. ఆ రోజు ముస్లింలే కాక ముస్లిమేతర సోదరులు కూడా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తారు. మతంతో సంబంధం లేకుండా ఇంటికి పిలిచి బిర్యానీ, మటన్, చికెన్ చేసి ఇఫ్తార్ విందు ఇస్తారు. మానవుల మధ్య నెలకొన్న వైషమ్యాలు తొలగి, అందరూ సమానమనే భావన వాతావరణం కనిపిస్తుంది. ఒకరికొకరు 'ఈద్ ముబారక్' అంటూ శుభాకాంక్షలు చెప్పుకుంటారు.

హిందువుల భాగస్వామ్యం.. పండుగ సందర్భంగా ముస్లిం మహిళలు ఉదయాన్నే లేచి ప్రార్థనలు చేసి చికెన్, బిర్యానీ, మటన్ హలీమ్, ఖీర్ వండుతారు. తోటి హిందూ సోదరులకు పంచిపెడతారు. బాగా పరిచయం ఏర్పడిన కుటుంబాలైతే కొత్త బట్టలు కూడా పెట్టుకుంటారు. ఒక తల్లీ బిడ్డల్లా కలిసి ఉండే హిందూ-ముస్లింల మధ్య మతతత్వ రాజకీయాలు ఈ మధ్యకాలంలో చిచ్చుపెడుతున్నాయి. భారత దేశం లౌకిక, ప్రజాస్వామిక గణతంత్ర దేశం. ఈ ప్రయాణంలో ఎందరో హిందూ-ముస్లిం సోదరులు, మహిళలు వీరోచితంగా పోరాడారు. వారికీ ఈ దేశంలో ఉండే హక్కు ఉంది. కానీ కొంతమంది రాజకీయ నాయకులు హిందూ అనే ముసుగులో ముస్లిం చరిత్రను ప్రశ్నిస్తూ, నగరాలు, వీధులకు ముస్లిం పేర్లు లేకుండా చేశారు. పాఠాలను తిరిగి రాసేలా విద్యా వ్యవస్థలను మార్చేస్తున్నారు. వీటన్నిటినీ తిప్పికొట్టే బాధ్యత భారతీయులందరిదీ. 'హిందూ-ముస్లిం భాయి భాయి' అంటూ నినదించిన స్వాతంత్ర్య ఉద్యమరోజులు గుర్తు చేసుకుంటూ రంజాన్ పండుగను ఆహ్వానిద్దాం. ఆస్వాదిద్దాం. అందరూ రుచి చూసే రంజాన్ మాసం ఉపవాసదీక్షలతో పాటుగా కమ్మని పసందైన రుచులను తీసుకొస్తుంది. ఈ పండగ సందర్భంగా నగరాల్లో ప్రత్యేకంగా హలీమ్ దుకాణాలు ఏర్పాటు చేస్తారు. వీటిని రుచి చూసేందుకు ముస్లిములే కాకుండా మిగిలిన మతాల వారూ ఆసక్తి కనబరుస్తారు. సాయంత్రం వేళల్లోనే లభించే ఈ హలీమ్ రుచులను ఆస్వాదించడానికి దుకాణాల ముందు బారులు తీరతారు. అని వారు సూచించారు.

## కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు అందజేసిన అన్నవరపు సత్యనారాయణ



**జూలూరుపాడు ఏప్రిల్,10:** జూలూరుపాడు మండలం, పడమటి నర్సాపురం గ్రామంలో పనికి ఆహార పథకం పనులు నిర్వహిస్తున్న కూలీలకు ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఎండలో పనిచేస్తున్న వారికి బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు అన్నవరపు సత్యనారాయణ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకుని అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు రంజాన్ శుభాకాంక్షలు



**హైదరాబాద్:** ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు ముస్లిం సోదరులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లిం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ముస్లిం సోదరులు అల్లా దీవెనలు నిండుగా అందుకోవాలని ఆకాంక్షించారు. మతసామరస్యానికి తెలంగాణ రాష్ట్రం నిలువెత్తు నిదర్శనం అన్నారు. రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల కఠిన ఉపవాస దీక్షతో క్రమశిక్షణ, ఆధ్యాత్మిక చింతన, దాతృత్వం, ప్రేమ, దయ, సోదర భావం ఐక్యతను పెంపొందిస్తాయి అన్నారు.

## మత్తు పదార్థాల నుండి యువతను కాపాడుకుందాం

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

**వరంగల్ జిల్లా న్యూస్:** నేటి యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా కాపాడుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి మరియు కల్తీ కల్లు వినియోగం జరిగే అనర్థాలపై రూపోందిన వాల్ పోస్టర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం అధికారులతో కల్సి అవిష్కరించారు. రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే రీతి రూపోందించిన ఈ వాల్‌పోస్టర్‌లో గంజాయి, కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్‌తో ఈ అవగాహన పోస్టర్లను రూపోందించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గంజాయి మ హమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. తద్వారా వారి జీవితాలు విచ్చిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక



క్షోభకు గురైవుతున్నారని. గంజాయి నిర్మూలనకు ప్రజలందరు స్వచ్చం దంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని. అధే విధంగా మత్తు పదార్థాల కట్టడి కోసం పోలీస్ అధికారులు మరింత శ్రమించించాల్సిన వుందని. గంజాయి రహిత కమిషనరేట్ మనందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమములో పరిపాలన అదనపు డిసిపి రవి, ట్రైనీ ఐ.పి.ఎస్ శుభం నాగ్, వరంగల్ పోలీస్ కమిషనరేట్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఏసిపి సైదులు, సిసిఆర్‌బి ఏసిపి డేవిడ్, యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఇన్స్‌స్పెక్టర్ సురేష్, సిసిఆర్‌బి ఇన్స్‌స్పెక్టర్లు గణేష్,శ్రీధర్ రావు పాల్గోన్నారు.

## బస్సు అద్దాలు పగలగొట్టిన ఆకతాయిలు



**జూలూరుపాడు ఏప్రిల్,10:** భద్రాచలం డిపోకు చెందిన డీలక్స్ బస్సును జలమాని శ్రీనివాస్ అను డ్రైవర్ ఖమ్మం నుండి భద్రాచలం వైపుకు నడుపుకుంటూ వస్తూ ఉండగా జూలూరుపాడు మండలం మాచినేనిపేట గ్రామం తండా వద్దకు వచ్చేసరికి ఉదయం 11 గంటల సమయంలో నలుగురు వ్యక్తులు ,రెండు ద్విచక్ర వాహనాలను రోడ్డుపై అడ్డంగా ఆపి ఉంచగా ,బస్సు డ్రైవర్ వారితో రోడ్డుపై నుంచి బండ్లను పక్కకు పెట్టమని కోరగా, కోపోద్రిక్తులైన భూక్య వినోదద్,లకావత్ గణేష్, లకావత్ శశికుమార్ ,గుగులోతు విజయకుమార్, అనువారు డ్రైవర్ను బండ బూతులు తిట్టి ,అక్రమంగా బస్సులోకి ప్రవేశించి, బస్సు ( అద్దాన్ని) లెఫ్ట్ సైడ్ ఇండికేటర్ ను మరియు వైపర్ బ్లేడ్ ను రాళ్లతో పగలగొట్టినారనీ, అడ్డువచ్చిన ప్యాసింజర్ మధుసూదన్ బాబును కూడా బూతులు తిట్టి, చేతులతో ఇష్టం వచ్చినట్లు కొట్టినారని ,ఇట్టి ఘటనలో సుమారు 21 వేల వరకు నష్టం కలిగినదని ,తన డ్రైవింగ్ విధులకు ఆటకం కలిగించారని, సదరు వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవలెనన్న బస్సు డ్రైవర్ జలమాని శ్రీనివాస్ ఫిర్యాదు చేయగా జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఇరుగు జీవన్ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కేంద్రంలో బిజెపి జెండా ఎగరడం ఖాయం

### ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు



**జూలూరుపాడు ఏప్రిల్,10:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి 400 సీట్లు గెలవబోతుందని అన్నారు. మూడవసారి ప్రధానిగా నరేంద్ర మోడీ నే కొనసాగుతారని ఆయన జోష్యం చెప్పారు. ఖమ్మం జిల్లాలో టిడిపి జనసేన పార్టీల మద్దతుతో బిజెపి జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల వద్దకు వెళుతున్నప్పుడు మంచి స్పందన వస్తుందని. కొవ్వూరు రైల్వే లైనుకు తన వంతు కృషి చేస్తానని. భద్రాచలం దేవాలయ అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పిస్తానని. విద్య వైద్య రంగానికి ప్రత్యేక కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి పథకాలు ఎన్నుకోవాలి
### : పోతుగంటి దయానంద్



**శంషాబాద్, ఏప్రిల్ 10 :** యువకులు స్వయం ఉపాధి పథకాలను ఎంచుకొని జీవితంలో తమ కాళ్లపై తాము నిలబడాలని శాతం రాయి కౌన్సిలర్ పోతుగంటి సునీత దయానంద్ పేర్కొన్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా శాతం రాయి గ్రామంలోని మూడవ వార్డులో నూతనంగా ఏర్పాటుచేసిన కిరాణా అండ్ జనరల్ స్టోర్ ను ఆయన మంగళవారం ప్రారంభించారు. యువకులు ప్రభుత్వ ఉద్యోగాల పై ఆశలు పెంచుకోకుండా స్వయం ఉపాధి పథకాలను ఉంచుకొని జీవితంలో స్థిరపడాలని సూచించారు. అంచలంచలుగా వ్యాపార రంగంలో ఎదిగితే మంచి భవిష్యత్తు ఉంటుందని దయానంద్ సూచించారు. స్వయం ఉపాధి పథకాలపై ఆధారపడే వారికి ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని అన్నారు.

## మధురానగర్ లో భక్తిశ్రద్ధలతో పంచాంగ పఠనం ... పాల్గొన్న కాలనీ ప్రముఖులు



**శంషాబాద్, ఏప్రిల్ 10 :** శంషాబాద్ పురపాలక సంఘంలోని మధుర నగర్ కాలనీలో పంచాంగ శ్రవణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మధురానగర్ లోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు గూడ శ్రావణ్ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. శ్రీ క్రోధి నామ సంవత్సరం ప్రజలందరకు సుఖసంతోషాలను పంచాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రముఖులు చేవెళ్ల ప్రసాద్. ముద్దమల్లారెడ్డి. ఈదుల నరసింహ గౌడ్. ఆవుల శ్రావణ్ కుమార్. తోట రాములు ముదిరాజ్. సంతోష్ రెడ్డి. అశోక్ గౌడ్. తోట రమేష్ మునగాల రాజిరెడ్డి జెల్లపల్లి శ్రీనివాస్. సామ చెన్నారెడ్డి . నామ చంద్రశేఖర్ రవి. అడ్వకేట్ శ్రీనివాస్. తోట రమేష్. గాజుల రాజు. భాస్కర్ రెడ్డి. అర్జున్. ప్రభు. పవన్. గూడెపు గోపాల్. సురేష్. ప్రసాద్. శ్రీశైలం.వీరేశం.గోపాల్ నాయక్. నందులాల్.తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ ఎంక్రోచ్మెంట్ తొలగించిన జి.హెచ్.ఎం.సి అధికారులు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 10** కూకట్ పల్లి జోన్, కూకట్ పల్లి సర్కిల్ పరిధిలో జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ఐ.ఎ.ఎస్ ఆధ్వర్యంలో ఫుట్ పాత్ ఆక్రమనపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఉష ముళ్ళపూడి కామన్ దగ్గర నుండి రాజా రాణి రుచులు రెస్టారెంట్ వరకు ఆక్రమించిన ఫుట్ పాత్ ను పోలీసుల బందో బస్తు నడుమ తొలగించడం జరిగింది. ఇన్ని రోజులు షాపింగ్ మాల్స్ అక్రమంగా ఆక్రమించిన ఫుట్ పాత్ పై జి.హెచ్.ఎం.సి అధికారులు ఎట్టకేలకు కొరడా ఝులిపించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణయ్య, డి.సి.పి రమేష్, టి.పి.ఓ సోమేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


## కులమతాలకు ప్రతీక ఇఫ్తార్ విందులు



**శామీర్ పేట, ఏప్రిల్ 10** కులమతాలకు ప్రతీక ఇఫ్తార్ విందులని రాష్ట్ర అజ్ కమిటీ సభ్యుడు ముజీబుద్దీన్ అన్నాడు. బుధవారం రాత్రి శామీర్ పేట మండలం తూముకుంట లోని మేడ్చల్ నియోజకవర్గం మైనార్టీ ఎన్నికల పర్యవేక్షకులు గౌస్ బాబా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీబుద్దీన్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు కులమతాలకతీతంగా జరుపుకుంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు సోదర భావంతో పండుగలని జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, పలువురు హిందువులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన
# 11 మంది మేడ్చల్ మున్సిపల్ బీఆర్ఎస్ కౌన్సిలర్లు

**మేడ్చల్, ఏప్రిల్ 10,**
మేడ్చల్ మున్సిపాలిటీకి చెందిన 11 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు బుధవారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన కౌన్సిలర్లకు సీఎం రేవంత్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. చేరిన వారిలో వైస్ చైర్మన్ చీర్ల రమేశ్ కురుమ, మానస శ్రావణ్ గుప్త, జాకట దేవరాజ్, నరసింహ స్వామి యాదవ్, సముద్రం సాయి కుమార్, శివకుమార్ యాదవ్, ప్రియాంక మధుకర్ యాదవ్, పానుగంటి రవీందర్, సాటే మాదవి నరేందర్, నారెడ్డి కృష్ణవేణి రవీందర్ రెడ్డి ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు పట్నం మహేందర్ రెడ్డి, నక్క ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు చాప రాజు, మణికంఠ గౌడ్, స్థానిక నాయకులు పాలకుర్తి రాఘవేందర్ గౌడ్, మల్లేశ్ గౌడ్, రవీందర్ రెడ్డి, మధుకర్ యాదవ్, వేముల శ్రీనివాస్ రెడ్డి, రామస్వామి,మోనార్క్, ఆకాశ్, రవీందర్, సన్నీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్‌కు ప్రతిష్టాత్మకం మల్కాజిగిరి

### బిజెపికి కూడా పట్టుదలగా భావిస్తున్న సీటు
### పలు నియోజకవర్గాల్లో గట్టి పోటీ



**హైదరాబాద్,ఏప్రిల్10:** మల్కాజిగిరి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి కీలకంగా మారింది. ఇక్కడి నుంచి ఎంపిగా గెలిచిన రేవంత్ రెడ్డి సిఎం కావడంతో..ఇప్పుడీ సీటు ప్రతిష్టాత్మకంగా మారింది. అలాగే తెలంగాణ నుంచి ఎక్కువ సీట్లు గెలవడం కూడా సిఎం రేవంత్ రెడ్డికి అసవరం. లేకుంటే కాంగ్రెస్ ప్రతిష్ట మసకబారగలదు. ఈ క్రమంలో అనేక సీట్లను దక్కించుకోవడం కోసం రేవంత్ సొతంంగా వ్యహాలు రచిస్తున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ.. ఆ తర్వాత జరిగిన సార్వత్రిక బరిలో నిలిచిన రేవంత్ మల్కాజిగిర ఇనుంచి విజయం సాధించారు. రాజకీయంగా మరింత ఉన్నతస్థాయికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలోనే మల్కాజిగిరిలో ఈసారి అలాంటి సీన్ రిపీట్ కానుందా అనే ఆసక్తి నెలకొంది. రాష్ట్రంలో ప్రస్తుతం అత్యంత కీలక పదవుల్లో ఉన్న ఇద్దరు నేతలకు 2019 ఎన్నికలు పూర్తిగా కలిసి వచ్చాయని చెప్పవచ్చు. 2018 డిసెంబర్ 7న జరిగిన శాసనసభ ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి చెందారు. అలాగే, నగరంలోని అంబర్‌పేట అసెంబ్లీ నుంచి ప్రస్తుత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పోటీచేసి కొద్దిపాటి తేడాతో ఓటమి పాలయ్యారు. అయితే, పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న ఇద్దరు నేతలను అసెంబ్లీ ఎన్నికలు తీవ్ర నిరాశకు గురిచేసినప్పటికీ.. పార్లమెంట్ ఎన్నికలు వరంగా మారాయి. కొడంగల్‌లో ఓడిన రేవంత్‌రెడ్డి.. 2019 ఏప్రిల్‌లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో విజయదుందుభి మోగించారు. గ్రేటర్‌లోని మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి తన సమీప ప్రత్యర్థిపై 80,392 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. అలాగే, అంబర్‌పేటలో ఓడిపోయిన కిషన్‌రెడ్డి.. సికింద్రాబాద్ పార్లమెంట్ నుంచి బరిలోకి దిగి విజయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థిపై 62,114 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కేవలం నాలుగు నెలల్లోనే ఇద్దరు నేతలకు విజయం వరించింది. ఇదిలా ఉండగా, పార్లమెంట్‌లోకి అడుగు పెట్టిన తర్వాత రేవంత్‌రెడ్డి దశ మారిపోయింది. అప్పట్లో రాష్ట్ర కాంగ్రెస్లో కీలకంగా వ్యవహరిస్తున్న ఆయనకు రెండేళ్లలో టీపీసీసీ ప్రెసిడెంట్ పదవి లభించింది. తాజా ఎన్నికల్లో తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కాగా, ఎంపీగా గెలుపొందిన కిషన్‌రెడ్డికి మోదీ ప్రభుత్వంలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి పదవి లభించింది. రాష్ట్రంలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీకి తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం ఎదురైంది. 119 స్థానాల్లో కేవలం 39 సీట్లను దక్కించుకుని ప్రతిపక్ష స్థానానికి పరిమితమైంది. అయితే, 64 సీట్లను కైవసం చేసుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించేందుకు కృషి చేస్తోంది. ఈ మేరకు గ్రేటర్‌లోని ఆయా సెగ్మెంట్ల నుంచి బలమైన అభ్యర్థులను బరిలో నిలిపింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్ అసెంబ్లీ నుంచి పోటీ చేసి ఓటమి పాలైన బీజేపీ నేత ఈటల రాజేందర్ ప్రస్తుత ఎంపీ ఎన్నికల్లో మల్కాజిగిరి స్థానం నుంచి బరిలో దిగుతున్నారు. ఆయనను కాంగ్రెస్ తరఫున రంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్‌గా పనిచేసిన సునీతా మహేందర్ రెడ్డి ఢీకొంటున్నారు. హుజురాబాద్‌లో ఓటమి చెందిన రాజేందర్‌కు మల్కాజిగిరి కలిసి వస్తుందా.. లేదా అనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు ఖైరతాబాద్‌లో ఎమ్మెల్యేగా గెలుపొందిన దానం నాగేందర్.. సికింద్రాబాద్ పార్లమెంట్‌లో విజయకేతనం ఎగురవేసి డబుల్ విక్టరీని సొంతం చేసుకుంటాడా.. లేదా అనే ఆసక్తి నెలకొంది. ఇకపోతే కడియం కావ్య బిఆర్ఎస్ టిక్కెట్ పొంది, తిరిగి కాంగ్రెస్‌లో చేరి పరీక్షించుకోబోతున్నారు. ఆమెకు పోటీగా బిఆర్ఎస్‌నుంచి బయటకు వచ్చిన ఆరూరి రమేశ్ బిజెపి నుంచి పోటీ పడుతున్నారు. చేవెళ్లలో ప్రస్తుత ఎంపి రంజిత్ రెడ్డి కూడా కారు దిగి చేయి అందుకున్నారు. మొత్తంగా పలు నియోజకవర్గాల్లో పార్టీలు మారిన నాయకులు పోటీ పడుతున్నారు.

# లాయర్లను కలిసేందుకు అదనపు సమయం

### కేజ్రీవాల్ అభ్యర్థనను తోసిపుచ్చిన కోర్టు



**న్యూఢిల్లీ,ఏప్రిల్10:** మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు తాజాగా మరో ఎదురుదెబ్బ తగిలింది. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న సమయంలో తన లాయర్లను కలిసేందుకు అదనపు సమయం ఇవ్వాలని కోరుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తిని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు బుధవారం కొట్టివేసింది. ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న కేజ్రీవాల్‌కు వారానికి రెండుసార్లు మాత్రమే తన లాయర్లను కలవడానికి అనుమతి ఉంది. అయితే.. వారానికి ఐదుసార్లు కలిసేలా అనుమతి ఇవ్వాలని ఆయన కోర్టుని కోరారు. ఆ విజ్ఞప్తిని న్యాయస్థానం రిజెక్ట్ చేయడంతో.. ఇంతకుముందులా వారానికి రెండుసార్లు మాత్రమే లాయర్లను కలవడానికి వీలుంటుంది.

మరోవైపు.. తన అరెస్ట్, రిమాండ్‌ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన కేజ్రీవాల్‌కు నిరాశే ఎదురైంది. అరెస్టు, రిమాండ్ చట్టవిరుద్ధం కాదని.. మనీలాండరింగ్‌పై ఈడీ తగిన ఆధారాలు చూపించిందని.. గోవా ఎన్నికలకు డబ్బు ఇచ్చినట్లు అప్రూవర్ చెప్పారని హైకోర్టు స్పష్టం చేసింది. తమ ముందు ఉంచిన ఫైల్స్, మెటీరియల్‌ని బట్టి చూస్తే.. 'మాండేట్ ఆఫ్ లా'ను ఇఆ అనుసరించిందని స్పష్టమవుతుందని తెలిపింది. ముఖ్యమంత్రికి ఒక న్యాయం, సామాన్యులకు మరో న్యాయం ఉండదని జస్టిస్ స్వర్ణకాంత శర్మతో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది. దీంతో.. కేజ్రీవాల్ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఈమేరకు.. సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసినట్లు కేజ్రీవాల్ తరఫు న్యాయవాది వివేక్ జైన్ తెలిపారు. తన అరెస్ట్‌పై హైకోర్టు చేసిన వ్యాఖ్యలె కూడా ఆ పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇదిలావుండగా.. కేజ్రీవాల్ ఆరెస్ట్‌పై ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. తమ నేతని ఎదుర్కొనే ధైర్యం లేకే ఇలా అరెస్ట్ చేయించారంటూ ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. తాజాగా ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం ఢిల్లీ ముఖ్యమంత్రిని జైల్లో ఉంచాలని కోరుకుంటోంది. రెండు రోజుల క్రితం కేజ్రీవాల్ తన లాయర్‌ని కలిశారు. అప్పుడు ఆయన ఓ సందేశం ఇచ్చారు. ఎమ్మెల్యేలంతా తమ ప్రాంతాలకు వెళ్లి, ప్రజల సమస్యలను వినాలని ఆదేశించారు. దీని ఆధారంగా.. కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా విచారణ జరిపిస్తున్నారు. కుటుంబ సభ్యులు, న్యాయవాదుల్ని కలవకుండా అడ్డుకుంటామని బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పుకొచ్చారు.

# రాధాకిషన్ రావుకు 12 వరకు రిమాండ్ పొడిగింపు

### ఒక్కొక్కరే బయటకు వస్తున్న బాధితులు – షేర్లు బలవంతంగా రాయించుకున్నట్లు కేసు

**హైదరాబాద్,ఏప్రిల్10:** ఫోన్ ట్యాపింగ్ కేసు టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావుకు ఈనెల 12 వరకు నాంపల్లి కోర్టు రిమాండ్ పొడిగించింది. నేటితో రాధాకిషన్ రావు కస్టడీ ముగియడంతో ఆయనను ఉదయం నాంపల్లి కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. దీంతో రాధాకిషన్‌కు ఈ నెల 12 వరకు రిమాండ్ కొనసాగిస్తున్నట్లు కోర్టు తెలిపింది. జైల్‌లో లైబ్రరీకి వెళ్లేందుకు అనుమతించడం లేదని ఈ సందర్భంగా కోర్టుకు రాధా కిషన్ తెలిపారు. జైల్ సూపరింటెండెంట్‌ను కూడా కలవనీయడం లేదని ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులను కోర్టు ప్రశ్నించింది. లైబ్రరీతో పాటు జైలు సూపరింటెండెంట్‌ను కలిసేలా అనుమతిస్తూ కోర్టు ఆదేశించింది. ఇకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టు అయిన మాజీ టాస్క్ ఫోర్స్ డీసీపీ రాధా కిషన్ రావు బాధితులు ఒక్కొక్కరిగా బయటకొస్తున్నారు. 2024 ఏప్రిల్ 4 బుధవారం నాడు టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావు పై మరో కేసు నమోదైంది. క్రియా హెల్త్ కేర్ సంస్థ డైరెక్టర్లతో కలిసి తనపై ఉన్న షేర్లు బలవంతంగా రాయించుకున్నారని చైర్మన్ వేణుమాధవ్ చెన్నుపాటి జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించారు. అంతే కాక తనపై ఉన్న యాజమాన్య హక్కులను కూడా మార్పిడి చేశారని బాధితుడు పోలీసులకు తెలిపారు. దీంతో జూబ్లీహిల్స్ పోలీసులు రాధా కిషన్ రావుతో సహా ఇన్ స్పెక్టర్ గట్టుమల్లు, ఎస్ ఐ మల్లికార్జున్ పలువురు పోలీస్ అధికారులపై కేసు నమోదు చేశారు. 2018 నవంబర్ లో తనను టాస్క్ ఫోర్స్ ఆఫీస్ తీసుకువెళ్లి పత్రాలపై బలవంతంగా సంతకాలు చేయించారని వేణుమాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాధా కిషన్ రావు అరెస్ట్ కావడంతో జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసానని తెలిపారు. రాధాకిషన్ తో సహా నలుగురు అధికారులపై ఐపీసీ సెక్షన్ 386,365,341, 120(బీ) రెడ్ విత్ 34 సె÷–టక్షైన్ల కింద కేసు నమోదు చేసినట్టు తెలుస్తుంది. మరోవైపు రాధా కిషన్ రావుకు ఏప్రిల్ 12వరకు రిమాండ్ పొడిగించింది నాంపల్లి కోర్టు. ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టైన ఆయన ప్రస్తుతం చంచల్ గూడ జైల్లో ఉన్నారు. ఇవాళ్టితో రాధా కిషన్ రావు కస్టడీ ముగియడంతో కోర్టులో హాజరుపరిచారు పోలీసులు.

# ఘనంగా యువనేత బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ జన్మదిన వేడుకలు



**వరంగల్ ప్రతినిధి** వరంగల్ యువనేత, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉదయాన్నే భద్రకాళి అమ్మవారి, గీతభవన వెంకటేశ్వర స్వామి, మెట్ల బావి దగ్గర ధనమైసమ్మ ఆలయంలలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివనగర్ లోని తన ఇంటి వద్ద రక్త దాన శిబిరం తో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత 30ఏళ్లుగా తన జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారు. అలాగే పెద్ద ఎత్తున గంట రవికుమార్ అభిమానులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి జన్మదిన శభాకాంక్షలు తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున విచ్చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రక్తదానం చేసిన వారికి గంట రవికుమార్ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ అందజేశారు. జిల్లాలోని పలుచోట్ల అభిమానులు, నాయకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గంట రవికుమార్ మాట్లాడుతూ. తనకు జన్మదిన శుభకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ రక్త దానం చేసి ఆపదలో ఉన్నవారిని కాపాడాలని కోరారు. భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ జన్మదిన వేడుకలు బిజెపి జిల్లా పార్టీ కార్యాలయం ధర్మారం లో నాయకులు



కార్యకర్తల మధ్యలో ఘనంగా జరిగాయి. మండల, డివిజన్ అధ్యక్షులు, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు మరియు కార్యకర్తలు అధికంగా విచ్చేసి కేక్ కట్ చేయించి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు

# సత్యసాయి సేవా సమితి ఆద్వర్యంలో తార్నాక మౌలాలి బస్టాప్ వద్ద చలివేంద్రం ప్రారంభం



**తార్నాక:**

భగవాన్ శ్రీసత్యసాయి బాబా వారి దివ్వ అనుగ్రహ ఆశీస్సులతో తార్నాక సత్యసాయి సేవా సమితి చేపడుతున్న వివిద సేవా కార్యక్రమాలు ఎంతో గొప్పవని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తార్నాక గణేష్ టెంపుల్ సమీపంలో శ్రీసత్యసాయి సేవా సమితి తార్నాక ఆద్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన డిప్యూటీ మేయర్ చలి వేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం బాటసారులకు మంచినీరు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యసాయి సేవా సమితి పేదలకు నిత్యవసర వస్తువులు కిట్లను అందజేయడంతో పాటు చలివేంద్రాలను ఏర్పాటు చేసి సేవలందించడం ఎంతో మందికి స్ఫూర్తి దాయకం అన్నారు. ఈ ర్యాక్రమంలో సేవా సమితి సభ్యులు సుబ్రమణ్యం, కె.వి అప్పారావు, తార్నాక మహిళా విభాగం కోఆర్డినేటర్ మీనాక్షి దేవి, నిర్మాలాదేవి, జ్యోతి, సరితారెడ్డి, జ్యోతి, ఎఎంఎస్ రావు, చంద్రశేఖర్, హరికుమార్, సూర్యనారాయణ శాస్త్రీ, ఉమామహేశ్వర్ రావు, చంద్రశేకర్ రెడ్డి, వంశిమోహన్, భాస్కర్ మూర్తి, సత్యప్రసాద్ పాటు పలువురు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే సంక్షేమ రాజ్యం

## బిజెపి బిఆర్ఎస్ అభ్యర్థులు ఇద్దరూ దొంగలే మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి భూ బకాసురుడు






**/వరంగల్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగినప్పటికీ ఆశించిన లక్ష్యాలు నెరవేరలేదని ప్రజలు భావిస్తున్నారు తొమ్మిదన్నరేండ్లలో బిఆర్ఎస్ చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో చేసి చూపిందిప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తున్నదిమెదక్ పార్లమెంటు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగుతుందిమెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి పటాన్ చెరులోని రామచంద్రాపురంలో ఎన్ ఎస్ యుఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి కొండా సురేఖ సందేశం

కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే సంక్షేమ రాజ్యం వస్తుందని భావించిన తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని మంత్రి కొండా సురేఖ అన్నారు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం వంద రోజుల పాలనలోనే ఐదు గ్యారెంటీలను అమలుచేసి ప్రజా సంక్షేమం పట్ల చిత్తశుద్ధిని చాటుకున్నదని స్పష్టం చేశారు పటాన్ చెరులోని రామచంద్రాపురంలో బుధవారం ఎన్ ఎస్ యుఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మెదక్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు

బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదన్నరేండ్లలో చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లోనే చేసి చూపిందని మంత్రి సురేఖ తేల్చి చెప్పారు కెసిఆర్ కెటిఆర్ హరీశ్ రావులకు కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హతే లేదని అన్నారు బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి అక్రమాల కారణంగా మేడిగడ్డ ప్రాజెక్టులో పగుళ్ళు ఏర్పడి నీళ్ళు నిల్వ చేయలేని పరిస్థితి తలెత్తిందని విమర్శించారు కాంగ్రెస్ పాలనలో కట్టిన ప్రాజెక్టులను చూసి బిఆర్ఎస్ పార్టీ బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు. ప్రజలకు కాంగ్రెస్ పాలనకు బిఆర్ఎస్ పాలనకు తేడాలను చెపుతూ నిజానిజాలను వివరిస్తూ మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను గెలిపించునే దిశగా ముందుకు సాగాలని మంత్రి సురేఖ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటాలనే లక్ష్యంతో పెద్ద ఎత్తున వచ్చిన కార్యకర్తలకు అభినందనలు. తెలంగాణలో తొమ్మిదన్నర సంవత్సరాలు బిఆర్ఎస్ రాక్షసుల పాలనలో ప్రజలు ఎన్నో రకాల బాధలు అనుభవించారు. నాడు బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదు ఏ లక్ష్యంతో పోరాటం చేసి తెలంగాణ తెచ్చుకున్నామో ఆ లక్ష్యాలు నెరవేరలేదనే ఆవేదన ప్రజల్లో కనిపించింది ఆత్మగౌరవాన్ని పోగొట్టుకున్నామని ప్రజలు భావించారు బిఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కెసిఆర్ కుటుంబ నిరంకుశ పాలనతో ప్రజలు విసిగి వేసారిపోయారు అవినీతి అక్రమాలు దౌర్జన్యం తప్పుడు కేసులతో ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకతను చవిచూశారు కెసిఆర్ కుటుంబానికి లాభాన్ని చేకూర్చే పనులే తప్ప ప్రజోపయోకరమైన పనుల పై నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం దృష్టి పెట్టలేదు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు ఎన్నో అక్రమాలకు పాల్పడింది నిబంధనలకు వ్యతిరేకంగా ఎన్నో జీవోలను తీసి ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేసినా వార పాచికలు పారలేదు మెదక్ పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామి రెడ్డి భూ కబ్జాలకు పాల్పడిన భూ బకాసురుడు. ప్రజలు ఓటు అనే ఆయుధంతో బిఆర్ఎస్ కు బుద్ధి చెప్పాలి. పార్లమెంటు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగుతుంది. బిఆర్ఎస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను భారీ మెజార్జీతో గెలిపించుకోవాలి అని మంత్రి సురేఖ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి,డిస్టిక్ ఐ ఎన్ టి యు సి ప్రెసిడెంట్ కొల్లూరి నరసింహారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ వినయ్ గౌడ్ ఎంపీపీ రవీందర్ గౌడ్,బొల్లారం మున్సిపల్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్,పీసీసీ మెంబర్లు బ్లాక్ కాంగ్రెస్,మండల ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి,నాయకులు శ్రీశైలం,రవీందర్,నారాయణ రెడ్డి ఎన్ఎస్ యుఐ సభ్యులు యూత్ కాంగ్రెస్ సభ్యులు,మహిళా కాంగ్రెస్ సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ పండుగ (ఈద్-ఉల్-ఫితర్) ను పురస్కరించుకొని రాష్ట్ర ముస్లిం సోదర సోదరీమణులందరికీ శుభాకాంక్షలు తెలిపిన: మంత్రి కొండా సురేఖ



**/వరంగల్ ప్రతినిధి :** రంజాన్ పండుగ (ఈద్-ఉల్-ఫితర్) ను పురస్కరించుకొని అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముస్లిం సోదర సోదరీమ ణులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా చేపట్టే ఉప వాస దీక్షలు ఖురాన్ పఠనం పేదవారికి దానం వంటి కార్యక్రమాలు స్వీయ క్రమశిక్షణను, జీవితం పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగిస్తాయని మంత్రి అన్నారు మనుషుల్లో సహనం కరుణ త్యాగం, పరోపకారం వంటి మానవీయ విలువలను రంజాన్ పండుగ పెంపొందిస్తుందని మంత్రి తెలిపారు. ముస్లింల సంక్షేమానికి, వారి వికాసానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు తెలంగాణ గంగా జమునా తెహజీబ్ ను కాపాడుకోవటంలో ప్రజలంతా కుల మతాలకు అతీతంగా ఏకమై విద్వేష రాజకీయాలకు బుద్ధి చెప్పాలని ఈ సందర్భంగా మంత్రి సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు అల్లా దయతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని మంత్రి కొండా సురేఖ ఆకాంక్షించారు

# గుర్తుతెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కాచిగూడ ఏసిపి జగన్ అన్నారు

**ఓయూ:** బెట్టింగ్లు.... జల్సాలకు అలవాటు పడిన ఓ దోపిడి దొంగను ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. మంగళవారం ఓ. యూ డివిజన్ ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ జగన్, డిఐ వి.ప్రదీప్ కుమార్ నిందితుడికి సంబందించిన వివరాలను వెల్లడించారు. జీడిమెట్ల షాపూర్నగర్కు చెందిన మహ్మద్ షబ్బిర్ కుమారుడు మహ్మద్ సబీల్ (33) రాపిడో డ్రైవర్గా పనిచేస్తున్నాడు. ఇతను గత కొంతకాలంగా జల్సాలకు అలవాటు పడి మద్యం సేవించడంతో పాటు బెట్టింగ్ వంటి చెడు అలవాట్లకు బానిసయ్యాడు. ఈ క్రమంలో




తాను వేసుకున్న పథకం ప్రకారం. ఈ నెల 5న తార్నాకలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్కు బైక్పై చేరుకున్నాడు. అందులో పనిచేసే క్యాషియర్ సుమిత్ రాయ్ వద్దకు వచ్చి తనకు చాల అత్యవసరంగా రూ.20వేలు కావాలని తనకు ఫోన్ పే చేయాలని విజ్ఞప్తి చేస్తూ వెంటనే మీకు ఫోన్పే ద్వార పింపిస్తానని చెప్పాడు. దీంతో అతను నమ్మి వెంటనే రూ.20 వేలను ఫోన్పే చేశాడు. తనకు డబ్బులు ఇవ్వాలని క్యాషియర్ చెప్పుతున్న క్రమంలో బైక్ పై పారిపోయే ప్రయత్నం చేశాడు. దీంతో అతనిని పట్టుకునే క్రమంలో పారిపోయాడు. ఈ పెనుగులాటలో క్యాషియర్కు గాయాలయ్యాయి. దీంతో అతను వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఏసీపీ జగన్ నేతృత్వంలో ఇన్స్పెక్టర్ రాజేందర్, డిఐ వి.ప్రదీప్ కుమార్, ఎస్సై రవికుమార్ కేసును చేదించారు. అతనిపై నిఘాపెట్టడంతో హబ్సిగూడలో అరెస్టు చేసి అతని వద్ద నుంచి రూ. 20వేల నగదు, మొబైల్, ద్విచక్రవాహనాన్ని స్వాదీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తుల మాటలు నమ్మ ఆశకుపోయి ఇలా ఆన్లైన్లో డబ్బులు వేసి మోస పోవద్దని ఏసీపీ జగన్ సుచించారు.

# మల్కాజిగిరిలో ఎగిరేది బీజేపీ జెండానే - ఈటెల

## మౌలాలీ హౌసింగ్ బోర్డు కాలనీలో ఎన్నికల ప్రచారం ....

**కాప్రా :**

మల్కాజిరిగిరి పార్లమెంటు నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారాన్ని మమ్మురంగా నిర్వహిస్తున్నారు. ప్రచారంలో బాగంగా ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం మౌలాలి హౌసింగ్ బోర్డ్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే ఎన్వీ.ఎస్.ఎస్ ప్రభాకర్ తో కలిసి మీర్పేట్ హెచ్ బి కాలనీ, వెంకటేశ్వర నగర్ కాలనీలో జిల్లా అధికార ప్రతినిధి మునుగంటి రామ్ ప్రదీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పాహారం విందు కార్యక్రమంలో పాల్గొ న్నారు. దేశమంత నరేంద్ర మోదీ తిరిగి ప్రధాని కావాలని ముక్తకంఠంతో కోరుకుంటున్నారనీ, మోదీ మొదటి ఎన్నికల శంఖారావం మల్కాజిగిరి నుంచే మొదలుపెట్టిన విషయాన్ని గుర్తు చేశా రు. మల్కాజిగిరినీ గెలిపించి మోదీ గారికి గిఫ్ట్ గా ఇద్దాం. అబ్ కీ బార్ చార్ సౌ పార్ లో మల్కాజిగిరి కూడా ఉండాలన్నారు. బీఆర్ఎస్ పార్టీగా పేరు మార్చుకున్న రోజే ఆపార్టీకి తెలంగాణ ప్రజలకు మధ్య సంబంధం తెగిపోయిందనీ,ఆ పార్టీకి ఓటు వేస్తే మురికిగుంటలో వేసినట్టే అవుతుందన్నారు. కేసీఆర్ మీద కోపంతో కాంగ్రెస్ ఓట్లేశారే తప్ప తప్ప రేవంత్ రెడ్డి ని చూసి ఆపార్టీ హామీలు చూసి ఓటు వేయలేదన్నారు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసికూడా మోస పు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. బీజేపీ హాయంలోనే రైల్వే స్టేషన్లు ఆదునీకరణకు నోచుకుందనీ, చర్లపల్లిలో నాలుగువందల యాభై కోట్లతో యూరప్ దేశాల్లో మాదిరిగా రైల్వే స్టేషన్ తయారవుతుందన్నారు. దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని బీజేపీకి ప్రతి ఒక్కరూ ఓటు వేసి బారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర విశ్వకర్మ సెల్ కన్వీనర్ పూసాల బ్రహ్మచారి ,తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల విద్యుత్ శాఖ రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న గౌడ్, ,మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ బిజెపి అధ్యక్షులు ఎనుముల మహేష్ కుమార్ ,కైలాసగిరి ప్రెసిడెంట్ జంగా బాలరాజు ,ఉప్పల్ నియోజకవర్గం ఎస్సీ మోర్చా కన్వీనర్ తాళ్లపల్లి లింగం, కే గోపాల్ రెడ్డి , కే నర్సింగ్ ,ఎం దేవేందర్, గోపు రాజేష్ ,వెంకటేశ్వర్ నగర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీపతి ,కృష్ణ గౌడ్ ,యాదగిరి ,ఆనంద్ శర్మ , నరేష్ ముదిరాజు ,సతీష్ రెడ్డి ,డాక్టర్ శ్రీనివాస్ నాయక్ ,లింగాయత్ మల్లికార్జున్ ,గోపాల్ చారి ,హమర్ ,రాములు ,అనిల్ ,ఎస్ యాదగిరి ,నరసింహ ,మల్లికార్జున్ ,అనిల్ ,సూర్య ప్రకాష్ తోపాటు కాలనీ అసోసియేషన్ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkesar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com